# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 07, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




## విఘ్నాలు తొలగించే ఏకదంతుడా..

# సెలవిక

**జననీరాజనల మధ్య వినాయకుని నిమజ్జనం**

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

గత 11 రోజులుగా విశేష పూజలు అందుకున్న విఘ్నేశ్వరునికి ప్రజలు శనివారం ఘన వీడ్కోలు పలికారు. గౌరీ సుతుని వినాయక రథాల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. వినాయక మండపాల నిర్వాహకులు డప్పు చప్పుళ్ళు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, భక్తుల కోలాహలతో వినాయకులను అందంగా అలంకరించుకొని చేరుకున్నారు. జననీరాజనాలు డప్పు చప్పుళ్ళు, భక్తి భజన కీర్తనలు, సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా చిందులు వేస్తూ ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు.





వివరాలు లోపలి పేజీల్లో



2 లో..

## ఈ నెలాఖరు నాటికి 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్

# సాగు పూర్తి కావాలి

**ఆయిల్ ఫామ్‌లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆయిల్ ఫామ్ పంట సాగుపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

ఈ నెలాఖరు నాటికి 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు మనం 350 ఎకరాల లక్ష్యం మాత్రమే పూర్తి చేశారని అన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో కనీసం 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరిగేలా చూడాలని అన్నారు 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా



2 లో..

# ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలు పగడ్బందీగా నిర్వహించాలి

**క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి**

ప్రభాతవార్త, కొనరావుపేట

ఈ.ఎం.ఆర్.ఎస్. క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం కొనరావుపేట మండలం మర్రిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్

## ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలు పగడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంత్రి స్థాయిలో నేడు కొనరావు పేట మండలంలో జరుగుతున్న ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తక్కువ సమయంలో క్రీడ పోటీల నిర్వహణకు మంచి ఏర్పాటు చేసిన అధికారులను సిబ్బందిని మంత్రి అభినందించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నేడు 1200 మంది పైగావిద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతున్నాయని అన్నారు . ఇండోర్ !! ఔట్ డోర్ క్రీడా పోటీలను ప్రణాళిక ప్రకారం పక్కగా నిర్వహించాలని అన్నారు. పిల్లలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా క్రీడా పోటీలు నిర్వహించాలని అన్నారు. నిబంధనలు ప్రకారం పోటీలు నిర్వహించాలని అన్నారు. ఏకలవ్య పాఠశాలలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని , తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత 740 కోట్ల రూపాయలు గిరిజన గ్రామ పంచాయతీలకు విడుదల చేశామని అన్నారు. ప్రభుత్వ విప్ కోరిక మేరకు గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణానికి అదనంగా 10 కోట్లు రూపాయలు తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేదలకు మంచి విద్యార్థి అందించాలని లక్ష్యంతో గురుకులాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. గురుకుల లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని, అనేకమంది కలెక్టర్, ఎస్పీ లాయర్లు డాక్టర్లు ఇంజనీర్లు వంటి గొప్ప స్థానాలకు ఎదిగారని అన్నారు.దేశం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచన ప్రకారం పిల్లలంతా కలలు కన్నా వాటిని సాకారం చేసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, గురుకులాలో ఉపాధ్యాయులు చెప్పే మాటలు పాటించాలని అన్నారు. చిన్నారులలో ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.ఉపాధ్యాయుల అంతర్గత బదిలీలు, పదోన్నతుల కల్పన, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల, ప్రతి నియోజకవర్గ పరిధిలో 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్ ల ద్వారా ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించడం నువ్వంటే అనేక కార్యక్రమాలనువిద్యాశాఖలు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ముందుకు పోవాలని అన్నారు. క్రీడలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుందని అన్నారు. క్రీడాకారులకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత అందిస్తుందని అన్నారు. గద్దవరం నియోజకవర్గం లోని గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, మనకు 9 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు మంత్రి వర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడకు మరో 10 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో విద్యార్థులంతా ఉత్సాహంతో పాల్గొనాలని, మన రాష్ట్రం నుంచి అధికంగా క్రీడాకారులు ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడలు ఆడే సమయంలో గెలవడం పోవడం ముఖ్యం కాదని పాల్గొనడం చాలా కీలకమని, క్రీడల వల్ల విద్యార్థులకు మంచి క్రీడా స్ఫూర్తి లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు ఈఎంఆర్ఎస్ క్రీడ పోటీల సందర్భంగా విద్యార్థులందరికీ మంచి ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. క్రీడ పోటీల నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎంఆర్ఎఫ్ సెక్రటరీ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ. 5వ జాతీయ ఈఎంఆర్ఎస్ స్పోర్ట్స్ సెలక్షన్ మీట్ నేడు జరుగుతుందని, ఇందులో 300 మంది క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయ ఈఎంఆర్ఎస్ క్రీడ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.

గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక చేసిన క్రీడాకారులు అనేక పతకాలు సాధించడం జరిగిందని అన్నారు.నేడు రాష్ట్రంలోని 23 ఈఎంఆర్ఎస్ పాఠశాలల నుంచి 1200 అమ్మది బాలికలు వచ్చారని, 16 రకాల క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని, గెలవడం ఓడటం సహజమని, క్రీడలలో పాల్గొనడం చాలా ముఖ్యమని అన్నారు. ఎవరెస్టు శిఖరం అవరోధించిన పూర్ణ మాట్లాడుతూ..

గురువుల పాఠశాలలో చదువుకున్న తాను ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడం జరిగిందని అన్నారు. మనం ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నా మనం నిర్దేశించుకున్న మంచి లక్ష్యం సాధన కోసం కృషి చేస్తే సమాజం మొత్తం మనకు సహకారం అందిస్తుందని అన్నారు.

లక్ష్యం దిశగా మొదటి అడుగు వేయడం చాలా కీలకమని అన్నారు. మనం ఏదైనా సాధించాలి అనుకుంటే కంఫర్ట్ జోన్ నుంచి బయటకు రావాలని అన్నారు. అనంతరం మంత్రి , విప్, జిల్లా కలెక్టర్ లను స్కూల్ యాజమాన్యం సన్మానం చేశారు.

కబడ్డీ క్రీడ పోటీలను మంత్రి ప్రారంభించారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాజు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆర్డిఓ రాధా బాయి , విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ లు, పి ఈ టి లు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులని ఉన్నత శిఖరాలకు చేర్చడమే నా లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న దొనికల రాజేందర్

కాళేశ్వరం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక రసాయన శాస్త్రం బోధిస్తున్న దొనికల రాజేందర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , చేతుల మీదుగా శనివారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి, విద్యార్థినిలను, ఉన్నత శిఖరాలకు చేర్చడమే నా లక్ష్యమని.వారు తెలిపారు, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ధోనికల రాజేందర్ ను, మండల విద్య అధికారి బాల్నే ప్రకాష్ బాబు, ఉపాధ్యాయులు పెంటి శ్యామ్, అల్వాల శ్రీధర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు

## డాక్టర్ రాజ్ కుమార్‌కు గురు బ్రహ్మ అవార్డ్

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 6 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర టూరిజం విభాగ అధిపతి డాక్టర్ రాజ్ కుమార్ చిలువేరుకు విశాఖపట్నం లోని "సెయింట్ మదర్ తెరిస్సా ఆర్గనైజేషన్" 2025 సంవత్సరానికి గాను "గురు బ్రహ్మ స్టేట్ అవార్డు 2025" కి ఎంపిక చేశారు. సెప్టెంబర్ 7వ తేదిన ఈఅవార్డు ను విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అందచేయునట్లు డాక్టర్ రాజ్ కుమార్ తెలిపారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాజ్‌కుమార్ చిలువేరును అభినందించారు.

## ఈ నెలాఖరు నాటికి 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు పూర్తి కావాలి

(మొదటి పేజీ తరువాయి..)

టార్గెట్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలతోపాటు, డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు జ్యోతి మహేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

వరంగల్ ఇన్నర్ వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు సన్మానంచేసి, పేద అగ్రవర్ణ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ స్కాలర్‌షిప్‌లకు కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) కు చెందినా విద్యార్థినీలు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్‌లు డాక్టర్ కే.భిక్షాలు, డాక్టర్ ఎన్.రమణ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ.సి.ఈ. విభాగంలో పులివిజ్ఞ, సోమా శివాణి, నైల్ల అఖిలా, ఐ.టి. విభాగంలో ఎస్. శ్రావణి, సి.ఎస్.డి. విభాగములో గట్టు అభిజ్ఞ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ లు డాక్టర్ కే.భిక్షాలు, డాక్టర్ ఎన్.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5న వాసవి కాలనీ, వరంగల్ లోని ఇన్నర్ వీల్ క్లబ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య



అతిథులు ప్రతీ విద్యార్థినికి రూ.10వేలు ఆర్థిక సహాయం నేరెళ్ల శోభవతి చేతుల మీదుగా 16మంది ఓసి విద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వరంగల్ వాసవికాలనీలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో పాటు వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులను శుక్రవారం సన్మానించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ స్వామి, పైడిపల్లి స్కూల్ టీచర్ విజయరాణి, నర్స్ శారద, గురుకుల్ మ్యూజిక్ టీచర్ శేషమని, న్యాయవాది నీరజ, ప్రజాపిత బ్రహ్మకుమారి వైష్ణవి రెడ్డి, ఎస్సై పరమేశ్వరుని ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షురాలు మద్రి రేణుక, క్లబ్ సెక్రటరీ వి.అర్చన. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక సభ్యురాలు నేరెళ్ల శోభవతి పాస్ట్ అసోసియేషన్ కోశాధికారి పద్మశర్మ ముఖ్య అతిథిగా తూర్పాటి వెంకటేష్, పిడిసి కస్తూరి ప్రమీల, జిల్లా ఎడిటర్ లక్ష్మి, డాక్టర్ సంధ్యారాణి , మాజీ అధ్యక్షురాలు లావణ్య , శ్రీలత, తోట వాణి, మొదలైన వారు పాల్గొన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, నేరెళ్ల శోభావతి, ఇన్నర్ వీల్ క్లబ్ బాధ్యులు విద్యార్థినులను అభినందించారు.

## వంగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా సంధ్య

భీమదేవరపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

మాజీ ప్రధాని పివి స్వగ్రామ వంగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వెల్దండి సంధ్యా నియమితులయ్యారు. శనివారం రోజున భీమదేవరపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిత్రాల స్వరూప ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ శైలజా రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు బంక సరళ చేతుల మీదుగా సంధ్య కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ వంగర మహిళా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షురాలుగా నియమించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు, శైలజ రెడ్డి కి, సరళకు, స్వరూప కు స్థానిక మహిళ నాయకురాలకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుహాసిని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారద, మండలం మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ స్రవంతి, అన్నపూర్ణ ,మంజుల, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## 8న జాతీయ లోక్ అదాలత్

భీమదేవరపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

ఈనెల 8న జాతీయ లోక్ అదాలత్ జరుగునని ముల్కనూర్ ఎస్సై ఎం రాజు తెలియజేశారు. శనివారం రోజున ప్రెస్ నోట్ ద్వారా స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని సత్వర జ్ఞానం కోసం కేసుల పరిష్కారానికి ఈ నెల 8 నుండి 13 వరకు హనుమకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, భూత దాతలు మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు వివాహ కుటుంబ తగల కేసులు చెక్ బోన్స్ కేసులు ప్రీ లిమిటేషన్ కేసులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు ఎక్సైజ్ కేసులు విద్యుత్ చోరీ బ్యాం కు సంబంధిత కేసులు చిట్ఫండ్ సంబంధిత కేసులపై పరిష్కారం కోసం జాతీయా లోకదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

# ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కడమేనా మీ పని ?

**-ఆర్ఎఫ్సీఎల్‌లో ఎమ్మెల్యే దగ్గరుండి మరమ్మతులు చేపించాలి**
**-ప్రతిపక్ష పార్టీలకు మాత్రమేనా నిబంధనలు**
**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి**

గోదావరి ఖని, ప్రభాత వార్త:



రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆరోపించారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా కొరతతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే స్థానిక ఎమ్మెల్యే కాంట్రాక్టర్ ను నాకెంత వాటా ఇస్తావు అనడం ఒక పేపర్, టీవీ చానల్ లో చూశానని, యూరియా కొరత తీర్చాల్సిన ఎమ్మెల్యే ఈ విధంగా నాకేంటి అనడం ఆయన అవివేకానికే నిదర్శనం అన్నారు. రైతులు చనిపోయిన నాకు అనవసరం.. నాకు కావాల్సిన వాటా నాకు ఇవ్వాల్సిందే అంటూ బెదిరింపులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రామగుండంలో అరాచకపాలన సాగుతుందని, ఇసుక, మట్టి, బూడిద దందాలు నడుస్తున్నాయని, అడ్డు చెప్పిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. గతంలో ఆర్ఎఫ్సిఎల్ లో ఉద్యోగాల విషయంలో మోసపోయిన వారికి ఎంతమందికి డబ్బులు ఇప్పించారని, లేక లోపాయికారి ఒప్పందం ఏమైనా జరిగిందా అని ప్రశ్నించారు. ప్లాంట్ ప్రారంభం నుండి అమోనియా లీకేజీతో స్థానిక గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనలతో ఇబ్బందులు పడుతున్నారని, గత 25 రోజులుగా మరమ్మతులు చేపడుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే వెంటనే అక్కడికి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చి మరమ్మతులు తొందరగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు. అభివృద్ధి అంటే కూల కొట్టడం కాదన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు సాగునీరు అందిస్తామని, పింఛన్లు పెంచి ఇస్తామని, మహిళలకు 2500 ఇస్తామని చెప్పి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. రామగుండం కార్పొరేషన్ కమిషనర్ ఇటీవల అనధికార ఫ్లెక్సీలను పెట్టవద్దని ప్రకటన విడుదల చేశారని, కానీ గణేష్ నిమజ్జనం సమయంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలు పెట్టడం వెనక అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్ష పార్టీల నాయకులకు మాత్రమే వర్తిస్తుందా.. అధికార పార్టీ నాయకులకు వర్తించదా.. అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే పరిపాలన చేస్తున్నాడా.. లేక పబ్లిసిటీనా.. ఇలాంటి దూరని మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ నిర్వహించేందుకు వెనుకాడుతుందని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రైతులు బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను జహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమోళి, మడిశెట్టి రవీందర్, కొండ సురేష్, అనుముల కళావతి, పరుశ స్వాతి, పొన్నం రాజన్న,బోట్ల పోషం, అల్లి గణేష్, కడమండ్ల శ్రీహరి, పొన్నం రాజయ్య, నడిపల్లి సాయి, ఉదయ్, ఎండీ. అతరుద్దీన్, దువసి కార్తీక్, ప్రదీప్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, శ్రీకర్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై సిఐటియు పోరాటాలకు శ్రీకారం

## సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల సమస్యలపై సిఐటియు పోరాటాలకు శ్రీకారం చుట్టిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు సొంతింటి పథకం, అలవెన్స్ (పెర్క్స్)పై ఇన్కంటాక్స్, మారు పేర్ల తదితర సమస్యలు పరిష్కరిస్తామని కార్మిక ఓట్లతో గుర్తింపుప్రాతినిధ్యం పొందిన సంఘాలు రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సమస్యలు పరిష్కరించడంతో విఫలమయ్యాయని అన్నారు. యాజమాన్యం ఇప్పటి వరకు లాభాలు ప్రకటించలేదని, కార్మికుల వాటా చెల్లించలేదని అన్నారు. ఈ సమస్యలతో పాటు కార్మిక కుటుంబాలు నివసిస్తున్న కాలనీలలో మంచినీరు, డ్రైనేజీ, శానిటేషన్, క్వార్టర్ల రిపేరు తదితర సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కొరకు మైన్స్, డిపార్ట్మెంట్లలో సిఐటియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11,12 సీక్రెట్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించనున్నట్లు, కార్మికులు పాల్గొని తమ అభిప్రాయాలను ఓటింగ్ ద్వారా తెలపాలని అన్నారు. అదేవిధంగా ఈ నెల 15న సింగరేణి వ్యాప్తంగా అన్ని జిఎం కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించనున్నట్లు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్, ఎస్.వెంకన్న, నరసింహ, తిరుపతి, శివకుమార్, రాంప్రసాద్, సంపత్, ప్రేమ్‌కుమార్, రాజశేఖర్, ఎల్లస్వామి, రాజయ్య తదితరులున్నారు.

## డబ్ల్యూపిఎస్ అండ్ జిఎ వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేసన్ ఆధ్వర్యంలో వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. సింగరేణి అబ్దుల్ కలాం స్టేడియంలో జరిగిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక ధృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటూజిఎం వైస్‌ప్రెసిడెంట్ రాముడు, ఆర్జీ 2 అధికార ప్రతినిధి, డిజిఎం పర్సనల్ పి.అరవింద్ రావు, డిజిఎం ఐఈడి మురళీకృష్ణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్.సాధన్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్ రెడ్డి తదితరులున్నారు.



## దాడి చేసిన వ్యక్తులపై
# కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ కు చెందిన గెల్లు రాజశేఖర్ అనే వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన వ్యక్తుల పై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.... శుక్రవారం వారి వీధిలో పెట్టిన గణేష్ నిమజ్జనం కోసం బాక్సులు పెట్టుకొని పాటలతో ఊరేగింపు చేస్తూ వెళుతూ ఉండగా శాలవాడకు సంబంధించిన యువసేన యూత్ క్లబ్ కు సంబంధించిన శ్యామ్, సందీప్, రాకేష్, హేమంత్ లు రాత్రి సుమారుగా 11 గంటలకి తమ వినాయకుడు వద్దకు వచ్చి పాటలు పెట్టండి మేము కూడా డాన్స్ చేస్తాము అని అడగగా ఫిర్యాది పాటలు పెట్టగా అక్కడే ఉంటూ డాన్స్ చేస్తూ వినాయకుని ముందుకు కదలనివ్వకపోవడంతో ఫిర్యాది వెళ్లి నిమజ్జనం కి ఆలస్యం అవుతుందని పక్కకు జరగండి అని చెప్పగా ఫిర్యాదుని ఇష్టం వచ్చినట్లు చేతులతో కొట్టి కిందపడేసి కాళ్లతో తన్ని నడుంపై చేతులతో పిడుగులు గుద్దారని, తనకి అడ్డం వచ్చిన గౌడ శ్రీనివాస్ ని కూడా చేతికి ఉన్న కడెంతో కనుబొమ్మపై కొట్టగా రక్త గాయాలు అయ్యాయని తెలుపగా దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## అధికారుల నిర్లక్ష్యం వల్లే గోదావరిలో యువకుడు గల్లంతు

**-సరైన భద్రతాపరమైన చర్యలు చేపట్టనందునే ఘటన**
**-సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు ఆరోపణ**



గోదావరిఖని, ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం గోదావరిఖనిలో గణనాథుల నిమజ్జనం గోదావరి నది వద్ద జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఉదయం రామగుండంకు చెందిన రాజు అనే యువకుడు గల్లంతు కావడం జరిగిందని, ఇది పూర్తిగా అధికారులు, నిమజ్జన కార్యక్రమం నిర్వహకుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు అన్నారు. ప్రభుత్వం విచారణ జరిపి ఈ సంఘటనకు చెందిన బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని, రాజు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. శనివారం ఆయన గోదావరి నది వద్ద ఉన్న రాజు కుటుంబ సభ్యులతో వివరాలు తెలుసుకొని అనంతరం ఆయన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్‌తో కలిసి మాట్లాడారు. గోదావరి నది వద్ద ఉన్న నిర్వాహకులు గణేష్ నిమజ్జనం చేసే క్రమంలో రాజు అనే యువకుడిని ఎందుకు రానిచ్చారని ఆయన అధికారులను ప్రశ్నించారు. నదిలో విగ్రహం నిమజ్జనం చేసే సమయంలో రాజు అనే యువకుడిని రానివ్వకుండా నిలిపి వేసి, నిర్వహకులే విగ్రహం నిమజ్జనం చేస్తే ఈ సంఘటన జరుగకుండా ఉండేదని, కానీ నది వద్ద ఉన్న నిర్వాహకుల అవగాహన రాహిత్యం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని ఆయన ఆరోపించారు. నిమజ్జనం చేసే స్థలం నుండి కింది భాగంలో ఉండాల్సిన గజ ఈతగాళ్లపై భాగంలో ఉండడం వల్ల నది ప్రవాహంలో ఆ యువకుడు గల్లంతు కావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కనీసం వెంటనే గోదావరిలో ఉన్న బోట్లను సిద్ధం చేయాల్సి ఉండగా, డీజిల్ లేక పోవడం వల్ల బోట్లను పంపలేదని అక్కడ ఉన్న వారు తెలిపారని ఆయన అన్నారు. గల్లంతు అయి యువకుడు రాజు ఒక వేళ ప్రాణాలతో బయట పడాలని కోరుకుంటున్నామని, కానీ విగత జీవిగా వస్తే మాత్రం ప్రభుత్వం అతని కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గోదావరి నది వద్ద రాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్ళపెల్లి మల్లయ్య, నాయకులు కలవల జగన్నాథం తదితరులు ఉన్నారు.

## దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్టు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంతో పాటు ఇతర మండలంలో దొంగతనాలకు పాల్పడిన మండలంలో కోర్కల్ గ్రామానికి చెందిన కొలిపాక రవి ని అరెస్ట్ చేసినట్లు హుజురాబాద్ ఏసిపి మాధవి తెలిపారు. శనివారం వీణవంక పోలీస్ స్టేషన్ లో జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి తో ఏసిపి చైన్ స్నాచర్ రవి, పలు దొంగతనాలపై విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ కోర్కల్ గ్రామంలో నివసిస్తున్న రవి జల్సాలకు, పేకాటాకు బానిసై తన వద్ద ఉన్న డబ్బులు ఖర్చు కావడంతో రోడ్డు పక్కనే ఒంటరిగా నివసిస్తున్నటువంటి ముసలి వారిని గమనించి, రాత్రి వేళల్లో వచ్చి బంగారు గొలుసులను దొంగలించుక పోయేవాడని ఆమె తెలిపింది. దొంగతనం చేసిన గొలుసులను ముత్తూట్ ఫైనాన్స్ లో కుదువ పెట్టి తీసుకొన్న డబ్బులతో మహారాష్ట్ర లోని గడ్చుందూరు లో పేకాట ఆడుతూ అడగగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ కొనసాగిస్తున్నారని వివరించింది. మా పోలీస్ అధికారులు సిబ్బంది శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన రవి వాహనాన్ని తనిఖీ చేయగా అతన్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి దాదాపుగా 9 లక్షల విలువ గల బంగారు ఆభరణాలు స్వాధీన పరచుకొని విచారించగా వివిధ దొంగతనం నేరాలు చేసినట్లు ఒప్పుకున్నట్లు ఆమె తెలిపింది.

### – సిబ్బందిని అభినందించిన ఏసిపి....

ఈ కేసును చేధించడంలో చాకచక్యంగా వ్యవహరించిన జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మి నారాయణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తో పాటు సిబ్బంది మోహన్, కోమల్, ప్రశాంత్, రమేష్, మహేష్ లను ఏసిపి అభినందించింది.



# సొంతిల్లు సాధనే సిఐటియు లక్ష్యం

### కార్మికులందరూ బ్యాలెట్ ఉద్యమ పోరాటంలో పాల్గొనండి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు

**గోదావరిఖని, ప్రభాతవార్త.** సొంతిల్లు సాధనే సిఐటియు లక్ష్యమని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు వంగల శివరామిరెడ్డి అధ్యక్షతన శనివారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పోరాటాలకు ఆకర్షితులైన కార్మికులు కొమ్ము రమేష్, సిహెచ్ శ్రీకాంత్, ప్రభాకర్‌లకు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావుయూనియన్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల సొంతిల్లు సాధన కోసం గత కొన్ని సంవత్సరాల నుంచి సిఐటియు అలుపెరగని పోరాటం చేస్తుందని, ఆ పోరాటంలో భాగంగానే సింగరేణిలో జరిగినా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో అసెంబ్లీ ఎన్నికలలో రాజకీయ నాయకులు, కార్మిక సంఘాలు కార్మికుల సొంతిల్లు అమలు చేస్తామని వాగ్దానం చేశారని, ఇప్పటివరకు పరిష్కరించలేదని అన్నారు. కాబట్టే మరో పోరాటానికి సిఐటియు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నెల 11, 12 తేదీల్లో



సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లలో కార్మికుల అభిప్రాయ సేకరణ కోసం సీక్రెట్ బ్యాలెట్ ఉద్యమం చేపట్టనుందని, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిఐటియు కార్మికుల ఐక్యత పోరాటంతో ముందుకు వెళ్తుందని ఈ పోరాటంలో అన్ని కార్మిక సంఘాలు కలిసొచ్చి యజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ఒప్పించి కార్మికుల సొంతింటిని సాధించేవరకు పోరాటం ఆపేది లేదని కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, అనబోయిన శంకరన్న, బూర్గుల రాములు, వంగల శివరాంరెడ్డి, జి.దుర్గాప్రసాద్, సిహెచ్.యాదగిరి, జి.శివరామకృష్ణ, తుమ్మ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.




## పలు గ్రామాల్లో సిపిఐ నాయకుల పర్యటన

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలం దేశాయిపేట, రాజాలింగంపేట గ్రామాల్లో జగిత్యాల సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం.పర్యటించారు. దేశాయిపేట గ్రామంలో సర్వేనెంబర్ 890, 804 సుమారుగా 339 ఎకరాల వ్యవసాయ భూమి, సర్వే నెంబర్ 437 రాజలింగంపేట గ్రామంలో 100 ఎకరాల భూమి సీతారామ ప్రాజెక్టు నష్టపరిహారం లో భాగంగా ఈ గ్రామాలలో వ్యవసాయ రైతుల భూమిని ఫారెస్ట్ వారికి అణ్యాక్రాంతంగా అప్పగి నందువలన దీనికి నిరసన తెలియజేశారు. దాదాపుగా 71 రైతులకు రైతు భీమా, రైతు భరోసా గత 6 సంవత్సరాల నుండి రావడం లేదని, వడ్లు అమ్మకాలు జరిగేటప్పుడు ఐకేపీ, పిఎసిఎస్ సెంటర్ లలో రైతులు వడ్లు అమ్మడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.5 గురి రైతులకి రైతు బీమా వర్తించలేదని రైతు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునుగురు హనుమంతు, భీమారం మండలం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కొండా రాజయ్య, గుగ్గిల మల్లేశం, గంగరాజం, మారు రాజిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నాంచారి స్వప్న రాజేందర్, బీసీ సంక్షేమ సంఘం భీమారం మండలం ఉపాధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం చలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలి..

### వి.హెచ్. పి ఎస్, సి.పి.హెచ్.పి.ఎస్. ఆధ్వర్యంలో గ్రామాలలో చైతన్య ప్రచారం.

### ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ఎం.ఆర్.పి.ఎస్,మండల అధ్యక్షుడు ఎనగందుల మొగిలి మాదిగ.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలం కేంద్రంలో శనివారం నాడు, గోవిందరావుపేట, రంగాపురం మెద్దుల గూడెం గ్రామాల వితంతువులు వికలాంగులు గ్రామాలలో వికలాంగులకు వృద్ధులు వితంతువులకు కల్లుగీత కార్మికులకు చేనేత పెన్షన్దారులకు, రక్తహీనత, బీడీ కార్మికుల వ్యాధిగ్రస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టో ద్వారా బహిరంగ సభల లో, ఏ హామీ అయితే ఇచ్చిందో ఆ హామీని నెరవేర్చాలని. ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్, ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ పోరాట ఉద్యమాల వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ,ఆదేశాల మేరకు చేయూత పెన్షన్దారుల హక్కుల పోరాట సమితి నాయకులు బుర్రి వీరయ్య మాదిగ నేతృత్వంలో గ్రామాలలోప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎనగందుల మొగిలిమాదిగ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రచారం లో వికలాంగులు చేయూత పెన్షన్ ధారుల హక్కుల పోరాట సమితి, ఉద్యమ పోరాట కార్యాచరణ సన్నాహక చైతన్య ప్రచార కార్య



క్రమంలో ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, ఉద్యమ పోరాటాలతోనే,గతంలో పెన్షన్ హెచ్చింపు సాధ్యమైందని, గీత కార్మికులు,చేనేత కార్మికులు, బీడీ కార్మికులకు పెన్షన్ పెంచుతామని, ఎన్నికల ముందు స్పష్టమైన హామీ, ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి బహిరంగ సభలలో వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా మాట్లాడని ప్రతిపక్ష పార్టీ తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పక్షాన మరియు చేయూత పెన్షన్ దారుల పక్షాన పూర్తిగా విఫలమ య్యాయని, సోమవారం నాడు కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి కల్లుగీత కార్మిక సంఘం నాయకులారు కాసగాని లక్ష్మ గౌడ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు నాతిన ధనమ్మ ఎమ్మార్పీఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా మారిన రోడ్లు

భీమారం, ప్రభాతవార్త :



కథలాపూర్, భీమారం మండలాల నుంచి జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్లే రోడ్డు భీమారం కాచారం, భీమారం వెంకట్రావుపేట్,వెంకట్రావుపేట్ జగిత్యాల్ వెళ్లే దారులు గుంతలుగా ఏర్పడి, రోడ్డు ఉపరితలం దెబ్బతిని, లోతైన గుంతలు ఏర్పడ్డాయి. దీనితో వాహనదారులు ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, ప్రమాదాలు జరిగే ఎక్కువగా అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో గుంతలలో నీరు చేరి,రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గం వ్యవసాయ పనుల సమయం కావడం వలన ధాన్యం వేసుకుని వెళ్లే ట్రాక్టర్ లారీలు రోడ్డు వెంబడి వెళ్లాలనుకున్న ఇబ్బందిగా ఉందటీ, స్థానిక రైతులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయం అయితే వాహనదారులు ఈ గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ అన్నారు. ఈ విషయం లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# టి ఎల్ ఎం మేళాను ప్రారంభించిన ఎంఈఓ మల్లయ్య

ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 6:



స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో టి ఎల్ ఎం మేళాను మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యార్థులలో గణిత,భాష విద్యాసామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా టి ఎల్ ఎం మేళాను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మండలం లోని వివిధ పాఠశాలల్లోనీ ఉపాధ్యాయులు అందరూ తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టుల సబ్జెక్టులను విద్యార్థుల స్థాయికి అనుగుణంగా సులభరీతిలో బోధించేందుకు విద్యార్థుల గుణాత్మక అభ్యసనకు వీలుగా బోధించేందుకు వినూత్న రకాలైన టీచింగ్ లెర్నింగ్ మెటీ రియల్ తయారు చేసుకొచ్చి మండల స్థాయిలో నిర్వహించిన టీఎల్ఎం మేళా పోటీలలో ప్రదర్శించారనీ తెలిపారు. ఉత్తమ టీఎల్ఎం ప్రదర్శించి గెలు పొందిన విజేతలుతెలుగు విభాగంలో డి .ప్రవళిక రామన్నగూడెం ప్రథమ స్థానం, ఎస్. స్రవంతి ఎంపీయూపీఎస్ శంకరాజు పల్లి, ద్వితీయ ద్వితీయ స్థానం,గణితం విభాగంలో ఎస్. స్రవంతి ఎంపీపీ ఎస్ శంకరాజు పల్లి,ప్రథమ స్థానం,ఎ .రాజేందర్ ద్వితీయ ఎంపీపీ ఎస్ ఇప్పలగడ్డ ఆంగ్లము విభాగము పి.రాజశేఖర్ ప్రథమ స్థానం ఎంపీపీ ఎస్ నార్త్,బి. ప్రవీణ్ ద్వితీయ ఎంపీపీఎస్ రామ్ నగర్,పరిసరాల విజ్ఞానం విభాగంలో బి .ప్రవీణ్ ప్రథమ ఎంపీపీ ఎస్ రాంనగర్,టి .నీలిమ ద్వితీయ ఎంపీపీ ఎస్అంబేద్కర్ నగర్,మరియు ప్రత్యేక బహుమతి డి. సౌజన్య ఎంపీపీస్ ఏటూర్ నాగారం ,బి. సారంగపాణి ఎంపీపీ ఎస్ నార్త్ , పై ఉపాధ్యాయులు జిల్లా స్థాయి టి.ఎల్.ఎమ్ మేళాకు ఎంపిక కావడం జరిగిందనీ అన్నారు. జిల్లాస్థాయి ఎంపికైన వారికి ఈ సందర్భంగా ఆయన ప్రశంసా పత్రాలు అందజేశారు .ఉత్తమ టిఎల్ఎం ప్రదర్శించిన ఉపాధ్యాయులకు అభి నందనలు తెలిపి జిల్లా స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## సామాజిక వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 6:*

మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకల సందర్భముగ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏటూరు నాగారం ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు సలీం ఖాన్, అయ్యూబ్ ఖాన్, ఖలీల్, గౌస్,మరియు మిలాద్ కమిటి యువకులు తదితరులు పాల్గొన్నారు



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి





## జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్యక్ష్యం చోటు చేసుకోకూడదు అని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షలు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లు, ఫార్మసీ విభాగంలో మందుల లభ్యతను కలెక్టర్ సమీక్షి ంచారు. ఔట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్ రికార్డులను పరిశీలిస్తూ, రోగుల అవసరాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పద లక్షణాలు ఉన్న ప్రతి ఔట్‌పేషెంట్‌కు తప్పనిసరిగా పరీక్షలు చేయాలని కలెక్టర్ సూచించారు. వైద్య లక్షణాలను సమగ్రంగా రికార్డు చేస్తే ముందస్తు నిర్ధారణ సాధ్యమవుతుందని దాంతో సమయానికి మెరుగైన చికిత్స అందించవచ్చు అని అన్నారు. పరిసరాల పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, ఆసుపత్రి సిబ్బంది సమయపాలనకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఏపీఆర్ఓ లక్ష్మణరావు, జిల్లా వైద్య ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, కొడిమ్యాల ఎంపీడీవో స్వరూప మరియు సంబంధిత అధికారులు హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్లు.. పంచాయతీ భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

కొడిమ్యాల, ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దమ్మాయిపేట గ్రామంలో శనివారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధులతో జరుగుతున్న పంచాయతీ భవనం, అంగన్వాడి భవనం వంటి నిర్మాణాలు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అవసరమైన ఇసుక, కంకర, ఇటుక, సిమెంటు, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని సరైన ధరలకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఇంకా ప్రారంభం కాని ఇండ్ల పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దమ్మాయిపేటలో ఏర్పాటు చేసిన అంగన్వాడి భవనం స్థలాన్ని, పంచాయతీ భవనం స్థలాన్ని పరిశీలిస్తూ గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా ఇంజనీరింగ్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎంపీడీవో స్వరూప, తహసిల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యూత్ ఆఫ్ పద్మశాలి హంగామా

## -అతిపెద్ద గణనాథుని నిమజ్జనం

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా మూగిసాయి. చివరి రోజు అయిన గణపతి నిమజ్జనోత్సవాల లో భాగంగా యూత్ ఆఫ్ పద్మశాలి వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన మండలంలోని అతిపెద్ద గణనాథుని నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. యువతీ యువకులు ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తూ గణనాథుని ఘనంగా ఊరేగించారు. మండలంలోని అతిపెద్ద గణనాథుని హంగామా చూడటానికి కనుల పండుగగా జరుపుకున్నారు. యూత్ ఆఫ్ పద్మశాలి ఏకతాటిగా మహిళలు ఆడపడుచులు, యువతీ యువకులు, చూడ ముచ్చటైన నృత్యాలతో హంగామా చేశారు. మండలంలోని అతిపెద్ద గణనాథుని హంగామా ఊరంతా ఒక పెద్ద పండుగల బారి జన సందోహాల మధ్య డీజే చెప్పుల మధ్య గణనాథుని పాటలతో వేడుక అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఇంతవరకు ఎప్పుడు కనివిని ఎరుగని విధంగా వారి గణనాథుని శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. గణనాథుని నిమజ్జనోత్సవం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు జరుపుకున్నారు. ఆనందాలతో అతిపెద్ద గణనాథునికి వీడ్కోలు పలికారు. ఐక్యతకు చిహ్నంగా యూత్ ఆఫ్ పద్మశాలి అనే విధంగా గణనాథుని ఊరేగింపు నిర్వహించారు. చివరగా గణనాథుని గోదావరి తీరంలో ఘనంగా నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో యువత యూత్ ఆఫ్ పద్మశాలి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# త్వరితగతిన భూ రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పూర్తి చేయాలి

## -అదనపు కలెక్టర్ బి. ఎస్ లత







సారంగాపూర్ ప్రభాత వార్త :

త్వరిత గతిన భూ రెవెన్యూ సదస్సు దరఖాస్తు లను పూర్తి చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత పేర్కొన్నారు శనివారం మండల కేంద్రం లో సారంగాపూర్ తహశీల్దార్ కార్యాలయమును జిల్లా అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత తనిఖీ చేశారు రికార్డు లు పరిశీలించారు . అనంతరం వారు మాట్లాడుతూ భూ భారతి రెవిన్యూ సదస్సుల దరఖాస్తులు, సాధాబైనామా దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలనీ ఆదేశించినారు. తదుపరి నాయక గూడెం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి త్వరగా పూర్తిగా గావించుటకు, మండలంలోని అన్ని గ్రామాలలో మంజూరైనవి బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి గావించుటకు అధికారుల ను ఆదేశించిచారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సారంగాపూర్ కస్తూరిబా వసతి గృహమును సందర్శించి బాలికలతో మధ్యాహ్న భోజనము చేశారు. ఇట్టి కార్యక్రమం లో తహసీల్దార్ వహిదోద్దీన్ , ల్కీష్ణ చౌడారపు గంగాధర్ , ప్రత్యేక అధికారి, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల ఉపకార వేతనాల గడువు పొడగింపు

## బీడీ కార్మికుల ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్

జల్లా జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బీడీ కార్మికుల చదువుతున్న పిల్లలకు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ప్రోత్సాహక ఉపకార వేతనం తేదీ, ఆగస్టు 31 వరకు గడువు ముగిసిన, సెప్టెంబర్ 15 వరకు గడువును పొడిగించారని జగిత్యాల బీడీ కార్మికుల ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ జల్లా శనివారం నాడు విలేకరులకు వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు స్కూలు యజమాన్యాలు అందరి పిల్లలతో బీడీ స్కాలర్షిప్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు ఈ నెల 15వ తేదీ సెప్టెంబర్ 2025 చివరి తేదీగా పొడిగించినట్లు తెలియచేసి దరఖాస్తు చేసుకున్నట్లు అవగాహన కల్పించాలని సూచించారు. బీడీ కార్మికుల పిల్లలు దరఖాస్తు విద్యార్థి పాస్ మార్స్ మెమో, మార్కుల పట్టిక, ఆధార్ కార్డు. బ్యాంకు పాస్ బుక్, స్టూడెంట్ తండ్రి, ఆదాయ సర్టిఫికెట్ (ఇటీవల జారీ అయినది), తల్లి బీడీ కంపెనీ గుర్తింపు కార్డు, పిఎఫ్ కార్డు సమకూర్చ సిఎస్సి సెంటర్లలో ఆన్లైన్లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డాక్టర్ శ్రీకాంత్ జిల్లా సూచించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి రాజేశం గౌడ్ తనయుడు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును విజయవంతంగా ఆమోదించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వర్గాల ప్రజల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు , తెలంగాణ మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ కుమారుడు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ గుడిసెల రణధీర్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుడిసెల రణధీర్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం ద్వారా బీసీ వర్గాల అభివృద్ధికి, విద్యా మరియు ఉద్యోగ అవకాశాల సాధనకు కొత్త మార్గాలు ఏర్పడనున్నాయని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కృషి, నిబద్ధత మరియు బీసీ వర్గాల సంక్షేమం పట్ల చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయం అని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో బీసీ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రణధీర్ గౌడ్ మంత్రివర్యులకు పూల బొకే అందజేసి, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి





**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.మెట్ పల్లి లోని వట్టి వాగు వద్ద నిమజ్జన ఏర్పాట్లను,కార్యక్రమాన్ని మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్ తో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ,పోలీస్,రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్,గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి





**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి-ప్రభాతవార్త:

గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి క్షేత్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం గణేష్ నిమజ్జోత్సవాలను వైభవంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో నంది విగ్రహ వద్ద ఏర్పాటుచేసిన స్వాగత వేదిక ద్వారా మంత్రి లక్ష్మణ్ కుమార్ గణనాధులకు స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వాగత వేదికపై లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత తొమ్మిది రోజులపాటు గణేష్ భక్త మండల సభ్యులు ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గణేష్ ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడిని వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ఉత్సవంలో పాల్గొంటున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.గణేష్ భక్తమండలి సభ్యులు డీజే చప్పులతో సాయంత్రం నుండి తెల్లవారుజాము వరకు గోదావరి నది వద్దకు ఊరేగింపుగా వెళ్లి గణేష్ విగ్రహాలను గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ చెక్కు రవీందర్, మిగతా పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జేఎంఈటీ ట్రైనీల జీవితాల్లో వెలుగులు

-టర్మినేట్ అయిన 43 మంది పునర్నియామకానికి ఉత్తర్వులు జారీ

-క్రమశిక్షణతో పనిచేస్తూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని

సీఎండీ ఎన్. బలరామ్ సూచన

గోదావరి ఖని, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా సింగరేణి యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు వారికి మరొక అవకాశాన్ని కల్పించేలా ఉత్తర్వులు విడుదల అయ్యాయి. గతంలో వీరంతా విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. అయితే వీరిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై ఇటీవల డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియూసి) కు మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా యాజమాన్యం శని వారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా టర్మినేట్ అయి పునర్ నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుంది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ వివరాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించవలసి ఉంటుంది. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు.తిరిగి ఉద్యోగంలో చేరిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలు తమ మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలి.

**మరో అవకాశం రావడం అదృష్టం.. కష్టపడి పనిచేయండి**

ఈ ఒప్పందం ప్రకారం 24.07.2025 నాటికి టర్మినేట్ అయిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీల (జేఎంఈటీ) వయసు 45 సంవత్సరాల కంటే తక్కువ ఉండి , హైపర్ కమిటీలో దరఖాస్తు చేసుకొని మెడికల్ టెస్టులలో ఫిట్ అయినవారికి జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ , గ్రేడ్ సి గా పునర్నియామక పత్రాలను త్వరలో అందజేస్తామని సింగరేణి సంస్థ ఛైర్మన్ ,మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ తెలియ జేశారు. తిరిగి ఉద్యోగాల్లో చేరుతున్న వీరంతా క్రమశిక్షణతో పనిచేసి వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోటీ మార్కెట్ లో ఉద్యోగాలను సాధించడం అతి కష్టంగా ఉంటోందని, అలాంటి సమయంలో ఒకసారి తొలగింపునకు గురైనప్పటికీ మరో విలువైన అవకాశం ఇస్తున్న కంపెనీకి ఉత్తమ సేవలు అందించాలని కోరారు.

# మెట్‌పల్లి వార్త

## ఓటరు జాబితా ప్రదర్శన

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీఓ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ,ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాల వివరాల డ్రాఫ్ట్ ప్రదర్శించారు.తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్,జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గ్రామ పంచాయితీ,ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ గురించి, మండలంలోని 23 గ్రామాలలో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను,పోలింగ్ స్టేషన్ ల వివరాలు పేర్కొన్నారు.23 గ్రామ పంచాయితీలకు సంబందించి 36,866 మంది ఓటర్లు ఉండగా.. పురుషుల ఓట్లు 17227,మహిళల ఓట్లు 19638,ఇతరులు 1 ఉన్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫోటో కొట్టు.. ప్రైస్ పట్టు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని శనివారం నిర్వహించిన ఫోటో కొట్టు ప్రైస్ పట్టు అనే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది ఉత్తమ వినాయక మండపంగా ఎంపికైన యువజన సంఘలకు మెమొంటోళ్లు అందజేసిన ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంతో పాటు మెట్ పల్లి,కోరుట్ల పట్టణాలలో ఉత్తమ మండపాలకు అవార్డులను అందించరు.ఈ సందర్భంగా అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి వినాయక మండపంలో ఎంపిక చేయడానికి ముఖ్య కారణం పూర్తిగా సహజ సిద్ధంగా ప్రకృతితో పర్యావరణాన్ని కాపాడాలని మట్టి గణపతులను పూజించాలని నినాదంతో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉదయ్ కుమార్ నేత, సురిగి శ్రీనివాస్, యువజన సంఘాలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య సేవలపై తనిఖీ

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

పట్టణంలోని సబ్‌సెంటర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో నేషనల్ క్వాలిటీ అశ్యూరేన్స్ స్టాండెర్ట్ బృందం సభ్యులు శనివారం ఆరోగ్య సేవల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఇస్తున్నటువంటి ఆరోగ్య సేవలను తెలుసుకున్నారు. అలాగే రికార్డులు పరిశీలించి నాణ్యమైన సేవలు ఏవిధంగా అందుతున్నాయో క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా మందుల లభ్యత, ఆరోగ్య పరీక్షల లభ్యత ఏవిధంగా ఉందో తెలుసుకున్నారు. అదేవిధంగా బయోమెడికల్ వ్యర్థాల నిర్వాహణ వాడిన వస్తువుల స్టెబ్యూలైజేషన్ నిర్వాహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎఅండ్‌హెచ్‌వో డా.సాంబశివరావు, డిప్యూటి డిఎఅండ్‌హెచ్‌వో ప్రకాష్, నోడల్ ఆఫీసర్లు, వైద్య బృందం డా.శ్రావణ్, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.అరుణ్‌చంద్ర, డిస్ట్రిక్ క్వాలిటి మేనేజర్ అరుణ్, డీపీవో అర్చన ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం

*సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 06,(ప్రభాతవార్త*



పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం అవుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని, ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు పట్టా భూముల రికార్డుల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీలకు గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించిందని, వీరు క్షేత్రస్థాయిలో ప్రజలకు నిబంధనల ప్రకారం మెరుగైన సేవలు అందించాలని, ఎక్కడా అవకతవకలకు పాల్పడటానికి వీలు లేదని స్పష్టం చేశారు.సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని , గ్రామ పాలన అధికారుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తామని వివరించారు.3 సంవత్సరాల తర్వాత రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో వీఆర్ఓ, వీఆర్ఏ, జూనియర్ అసిస్టెంట్లు తిరిగి మాతృ శాఖ (రెవెన్యూ) రావడం జరుగుతుందని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి , జీ.పి.ఓ. లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపై వ్యక్తిగత దూషణలకు పాల్పడిన బీఆర్ఎస్ కార్యకర్తపై పోలీసులకు ఫిర్యాదు

*సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 06,,(ప్రభాతవార్త*

ప్రభుత్వం నుంచి సరఫరా చేసిన యూరియా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ మూడు సార్లు తీసుకెళ్లి ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సరికాదని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు, వ్యక్తిగత దూషణలు చేశారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు గురువారం ఎస్పి రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో గోదాం వద్ద యూరియా కోసం వచ్చిన రైతుల సమక్షంలోనే అందరూ చూస్తుండగానే ఎల్లారెడ్డిపేట బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తన కాలికి తొడిగిన చెప్పును ఎత్తి చూపుతూ వ్యక్తి గత దూషణలకు దిగాడని, అతడిపై విచారణ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు.

# నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేసిన కలెక్టర్**

*రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 06:*

నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం అవుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని, ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు పట్టా భూముల రికార్డుల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీలకు గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించిందని, వీరు క్షేత్రస్థాయిలో ప్రజలకు నిబంధనల ప్రకారం మెరుగైన సేవలు అందించాలని, ఎక్కడా అవకతవకలకు పాల్పడటానికి వీలు లేదని స్పష్టం చేశారు.సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని , గ్రామ పాలన అధికారుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తామని వివరించారు.3 సంవత్సరాల తర్వాత రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో వీఆర్ఓ, వీఆర్ఏ, జూనియర్ అసిస్టెంట్లు తిరిగి మాతృ శాఖ (రెవెన్యూ) రావడం జరుగుతుందని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి , జీ.పి.ఓ. లు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రాజన్న సిరిసిల్ల చే జారీ

## సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడిన కేటీఆర్

**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచ శాశ్వత భవనాల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి డిమాండ్**

*సిరిసిల్ల బ్యూరో, (ప్రభాతవార్తసిరిసిల్లలోని*

జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిరిసి ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. తమ హయాంలో ప్రారంభించిన జేఎన్టీయూ సిరిసిల్ల ఇంజనీరింగ్ కాలేజీకి అవసరమైన శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేములవాడలోని డిగ్రీ కాలేజీలో కొనసాగుతున్న ప్రస్తుత తాత్కాలిక తరగతి గదులకు తాళం వేయడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ఆయన సీరియస్‌గా తీసుకున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేటీఆర్ వెంటనే రంగంలోకి దిగారు. జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డితో పాటు, సాంకేతిక విద్యా కమిషనర్ను ఫోన్ చేసి మాట్లాడారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని, త్వరగా శాశ్వత భవనాలకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించాలని సూచించారు.అంతవరకే ప్రస్తుతం నడుస్తున్న తీరుగానే స్థానిక అగ్రహారంలోని డిగ్రీ కాలేజీ అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంటనే కాలేజీతో అవసరమైన ఒప్పందం చేసుకొని పెండింగ్లో ఉన్న అద్దె బకాయిలను చెల్లించేలా చూడాలని కోరారు. ఈ అంశంలో సానుకూలంగా స్పందించిన టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించడంతోపాటు తరగతులకు ఎలాంటి అంతరాయం లేకుంటే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం 2021లో సిరిసిల్లలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేసింది. దీని కోసం రూ.402 కోట్లు కేటాయించారు. మొదటి విద్యా సంవత్సరంలో 360 మంది విద్యార్థులతో తరగతులు ప్రారంభించారు. ప్రస్తుతం సుమారు 1032 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 700 మందికి హాస్టల్ వసతి కూడా కల్పించారు. కొత్త భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు డిగ్రీ కాలేజీలో తాత్కాలికంగా తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే, కాలేజీ కమీషనర్ నుంచి తాత్కాలిక వసతి పొడిగింపు ఉత్తర్వులు రానందున, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ తరగతి గదులకు తాళం వేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అంశాన్ని తెలుసుకున్న కేటీఆర్, సంబంధిత అధికారులతో మాట్లాడారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీల, టీచింగ్ మరియు వసతికి సంబంధించిన ఈ సమస్యను పరిష్కరించడానికి జేఎన్టీయూ అధికారులు జులైలోనే కాలేజీ కమిషనర్కు ప్రతిపాదనలు పంపినప్పటికీ, ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదు, వెంటనే ఈ అంశంలో తగిన అనుమతులు ఆదేశాలు స్థానిక డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కు ఇవ్వాలని కేటీఆర్ సూచించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 2023లోనే మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల స్థలం కేటాయించినందున, అక్కడ త్వరగా శాశ్వత భవనాల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు తక్షణమే దృష్టి సారించి విద్యార్థులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు, ఈ అంశంలో వందలాది విద్యార్థుల సమస్యలపై వేగంగా స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడిన కేటీఆర్ కి విద్యార్థులు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.




## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*ఇల్లంతకుంట,(ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని వాణి నికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.పాఠశాల ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదన్నారు.భవిష్యత్తు తరాలను నిర్మించే వారే ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి,ఉపాధ్యాయులు శ్రీనివాస్,సంతోష్,రమేష్, రాజు,తిరుపతి,రాజు, సుమంగళి,శోభ,రేఖ, మహాలక్ష్మి,లావణ్య,సునంద, కళ్యాణి,షమీమా,జలజ, శాంత,విద్య,రేణుక,సునీత, స్వాతి,మోనిక,రేణుకలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## గణనాథుని ఘనమైన వీడ్కోలు

*సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలలో గణేష్ మండపాలలో పూజలు అందుకున్న వినాయకుడికి శనివారం నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక శోభాయాత్రలో పట్టణ పురవీధుల గుండా నిర్వహించారు. గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసిన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు నిర్వహించి గణనాథులకు ఘనమైన వీడ్కోలు పలికారు . మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మానేరు నది తీరంలో గణనాథులను నిమజ్జనం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు పోలీస్ ఏర్పాట్లను నిర్వహించారు. రామ్ బగీచా మండపము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 30 అడుగుల మట్టి విగ్రహానికి నిమజ్జన ఏర్పాట్లను మండపం వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహేష్ బి గితే, శ్రీనివాస్, కిరణ్, రవీందర్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు

## ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**

*భువనగిరి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త*

:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు.శనివారం ఆయన భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మొత్తం ఎన్ని ఉన్నాయని, అవి ఏ ఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభం కానీ ఇండ్లు ఎన్ని ఉన్నాయని, సంబంధిత అధికారులను అడిగారు .ఇంకా మొదలు పెట్టని ఇళ్ల నిర్మాణాలపై కలెక్టర్ ఆరా తీయగా వాళ్ళకి ఆర్థిక స్థోమత సరిగా లేక మొదలు పెట్టలేదని పంచాయతీ సెక్రటరీ కలెక్టర్ కు వివరించారు.ఇంటి ప్రారంభానికి వాళ్ల చేతిలో డబ్బులు లేకపోతే స్థానిక మహిళా సంఘాల సభ్యులకు చెప్పి సంఘం నుండి రుణాలు ఇప్పించాలని అన్నారు.ఏఈ లు కూడా ఆలస్యం చేయకుండా వెంట వెంటనే ఫోటో తీసి అప్లోడ్ చేస్తే లబ్ధిదారుల అకౌంట్ లలో వెంటనే డబ్బులు జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త*

:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తెలంగాణ విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా సూపరిండెంట్ సుధీర్ బాబు హాజరు కాగా ఎస్ పిడిసిఎల్ కంపెనీ అధ్యక్షులు, సెక్రటరీల సమక్షంలో నూతన రీజనల్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా దొడ్డి యాదగిరి, ఉపాధ్యక్షులుగా యాట స్వరూప, ప్రధాన కార్యదర్శిగా బోయ మల్లేష్,వర్కింగ్ ప్రెసివర్కింగ్ ప్రెసిడెంట్ జే.నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట శ్రీకాంత్, జిపి.మహేష్ కే. నరసింహ వెంకన్న, సెక్షన్ లీడర్లు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగించే ఏకదంతుడా.. సెలవిక

◆జననీరాజనల మధ్య వినాయకుని నిమజ్జనం

◆వేలాదిగా కళాశాల మైదానానికి తరలివచ్చిన భక్తులు

◆ఉత్తమ వినాయకులకు బహుమతుల ప్రధానం

కోరుట్ల, ప్రభాతవార్త :





















కోరుట్ల పట్టణంలో గత 11 రోజులుగా ఆయా వినాయక మండపాల వద్ద విశేష పూజలు అందుకున్న విఘ్నేశ్వరునికి ప్రజలు శనివారం ఘన వీడ్కోలు పలికారు. గౌరీ సుతుని వినాయక రథాల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక వినాయక సాగర్ లో నిమజ్జనం చేశారు. ప్రతి సంవత్సరం ఎక్కడా లేని విధంగా కోరుట్ల పట్టణంలో వినాయకుల్ని అందంగా ముస్తాబు చేసి కళాశాల మైదానానికి తీసుకువచ్చే ఆనవాయితీ గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. వినాయక మండపాల నిర్వాహకులు డప్పు చప్పుళ్ళు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, భక్తుల కోలాహాలతో కళాశాల మైదానానికి వినాయకులను అందంగా అలంకరించుకొని చేరుకున్నారు. ఈ శోభాయాత్ర కళాశాల మైదానం నుండి నంది చౌరస్తా, కార్గిల్ చౌరస్తా, గాంధీ రోడ్, జవహార్ రోడ్, అంబేద్కర్ నగర్ మీదుగా వినాయక సాగర్ వరకు కొనసాగింది. జననీరాజనాలు డప్పు చప్పుళ్ళు, భక్తి భజన కీర్తనలు, సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా చిందులు వేస్తూ ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయకులను నిమజ్జనం అత్యంత భక్తి శ్రద్ధలతో చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం చేపట్టే వాగు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సిఐ సురేష్ బాబు ఎస్సై చిరంజీవి ల బందోబస్తు చేపట్టి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ చైతన్య లతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక రథాల విజేతలు వీరే కోరుట్ల మున్సిపల్ పక్షాన ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వినాయక విగ్రహ రథాలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ ఉత్తమ మండప నిర్వహణ స్నేహశీలి యూత్, శివాజీ ఫ్రెండ్స్ యూత్, పర్యావరణహిత అన్నదాన నిర్వహణ బాలాజీ యూత్, ఆర్యవైశ్య సంఘం, వినాయక విగ్రహ తయారీ అంశం కింద జడ్జి, యువసేన లయన్ యూత్, సామాజిక, సందేశం గ్రీన్ హోప్, గోడల వాడ యూత్, ఉత్తమ అలంకరణ నవతరం యూత్, త్రిశూల్ యూత్, వినాయక ప్రథమ బహుమతి యువతరం, ద్వితీయ బహుమతి చిరుత ఫ్రెండ్స్, యూత్, తృతీయ బహుమతి ఇండియన్ యూత్ బహుమతులను గెలుచుకున్నారు. వీరితో పాటు మరో 10 ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కోరుట్ల పోలీస్ పక్షాన సమయానికి కళాశాల మైదానంకు వచ్చిన భారతీయ సంఘం వారికి ప్రోత్సాహ బహుమతి ప్రత్యేకంగా అందజేశారు. వినాయక నిమర్జనం సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుట్ల సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఆధ్వర్యంలో భక్తులు, నిర్వాహకులకు ఇబ్బందులు కలగకుండా కళాశాల గ్రౌండ్ ప్రధాన కూడళ్ళు వినాయక సాగర్ వద్ద ఫ్లైట్ లైట్లు ఏర్పాటు చేయగా, ఈ ఏర్పాట్లతో పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఏడు కంటే ఈసారి మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో వినాయకుల రథాలకు కోరుట్ల పట్టణంలో ఎక్కడ ఆటంకాలు జరగకుండా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖల అధికారుల సమన్వయంతో సమస్యలు తీర్చడంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జరగకుండా అన్ని ఏర్పాటు చేయడం పట్ల ప్రజల్లో సంతోషం వ్యక్తం అయింది.

## జగిత్యాల వార్త

## గెంటేసిన తల్లికి తిరిగి ఆశ్రయం



జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల అర్బన్ మండలం దరూర్ గ్రామానికి చెందిన ఆనెగాళ్ల కిష్టమ్మ (75) అనే వృద్దురాలిని ఆమె కొడుకు తిరుపతి,కోడలు పద్మలు 15 రోజుల కింద ఇంటినుంచి గెంటివేయగా భిక్షాటనతో జీవిస్తున్నానని జిల్లా సంక్షేమ అధికారికి ఫిర్యాదు చేసింది.ఈ మేరకు సఖీ కేంద్రంలో ఆశ్రయం కల్పించగా శనివారం ఆర్డీవో మధుసూదన్ ఆదేశాల మేరకు ఆమె కొడుకు, కోడలుకు ఏ.ఓ.వరందన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ లు కౌన్సిలింగ్ ఇచ్చారు.కౌన్సిలింగ్ లో ఆ తల్లి తన పేరు మీద ఉన్న ఇళ్ళును ఆమె కోడలు మాయ మాటలు చెప్పి తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని నన్ను పోషించక ఇంటి నుంచి గెంటివేయగా బిక్షాటన తో జగిత్యాల పట్టణ రామాలయం ప్రాంతంలో జీవిస్తున్నట్లు రోదిస్తూ చెప్పింది.ఆ కొడుకు,కోడలు కు వయోవృద్ధులను నిరాదరిస్తే 6 నెలల జైలు శిక్ష తో పాటు జరిమాన విదిస్తారని,జిల్లా కలెక్టర్ కోడలు పేరిట మార్పిడి చేయించుకున్న ఇల్లును తిరిగి అత్త పేరిట పట్టా జారీ చేస్తారని ఏ ఓ.వరందన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కౌన్సెలింగ్ తో స్పందించగా తిరిగి వారు ఆ తల్లిని ఆమె ఇంటిలోకి చేర్చి, కొడుకుకోడలుకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య,లు పాల్గొన్నారు.

## పల్లకిలో గణపతి శోభయాత్ర

### -సాంప్రదాయాలతో నిమజ్జనం



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా పురంల గ్రామంలో జగిత్యాల జిల్లాలోని సాంప్రదాయాన్ని గుర్తుచేసిన గణానాధుని శోభాయాత్ర నవరాత్రుల్లో భాగంగా పల్లకి సాంప్రదాయ దుస్తులతో గణపతి పాటలు పాడుకుంటూ చేతులతో భజన చేసుకుంటూ పల్లకి భుజం మీద మోచుకుంటూ గణనాథుని ప్రయాణం చేశారు యాత్ర చూసిన ప్రజలు కనువిందు ఆనిపించేలా కొనసాగింది అందరిని అబ్రపరిచేలా గణపతి నిమర్జనం యాత్ర భక్తులు ఆకట్టుకుంది పోరండ్ల గ్రామంలోని ప్రభుత్వ క్వార్టర్స్ ప్రధాన కుండలి శివాజీ విగ్రహం వద్ద నిలిచిన గణపతిని యాప్రజలను ఆకట్టుకుంది కార్యక్రమంలో అడ్డ గట్ల పవన్, సింగారపు పవన్, ఆల్లే చంద్ర ప్రకాష్, మనీ, ప్రీతి, జయదిత్య ,ప్రణయ్, అభిశక్త, భార్గవ్, మరియు గ్రాపికలు అధికారులు పాల్గొన్నారు.

## జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో లడ్డు వేలం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

పట్టణంలోని స్థానిక ఖిలా గడ్డ వద్ద జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద లడ్డు వేలం నిర్వహించారు. కాగా అదే ప్రాంతానికి చెందిన కొత్తూరి రవి వేలంలో పాల్గొని రూ. 32,116/ లకు లడ్డు ను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి గంగారాం, ఉప్పరి ప్రసాద్, మాదారపు ప్రసాద్, కళ్ళెపెల్లి వెంకటేశం, మందారపు రవీందర్, కొలిపాక శేఖర్, కళ్లేపల్లి గంగనర్సయ్య తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకోవాలి

కరీంనగర్ వార్త

### విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



నేటి బాలలను రేపటి భావి పౌరులుగా ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కొత్తపల్లి స్వాగత్ ఫంక్షన్ హాలులో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, నైతిక విలువలు బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి.. వారిలో ఆత్మవిశ్వాసం నింపి చదువుకునేలా చూడాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం గమనించాలని సూచించారు ప్రాథమిక పాఠశాలల టీచర్లు విద్యార్థులతో ప్రేమపూర్వకంగా మెలగాలన్నారు. మమ్మల్ని సంప్రదిస్తే ప్రభుత్వం తరఫున ప్రైవేటు పాఠశాలల టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్ హెచ్వీ ఆర్)లో అన్ని పాఠశాలలు పాల్గొనాలని సూచించారు. అనంతరం డీఈఓ చైతన్య జైనీ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులకు ప్రశంస పత్రం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థినికి ప్రతిష్టాత్మక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనడానికి తగినటువంటి ప్రోత్సాహాన్ని అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో విద్యార్థిని అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు..వివిధ కళా ప్రదర్శనలలో పాల్గొనేందుకు ఆసక్తిని పెంపొందించడమే కాకుండా వాటిలో విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలవాలని కోరారు. కళల ద్వారా విద్యార్థులకు రోజువారి ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం కల్పించవచ్చన్నారు. కళలు విద్యార్థులకు ఎంతో సంతోషాన్ని చేకూరుస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని గుర్తుచేశారు. ప్రతి విద్యార్థి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. వివిధ సంస్థల వారు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను చాటి పాఠశాల ఔనత్యాన్ని పెంపొందించాలన్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సుమారు 4500 మంది విద్యార్థుల పైగా వారితో నిర్వహించినటువంటి కూచిపూడి నృత్య ప్రదర్శనలో అల్ఫోర్స్ పాఠశాలకు చెందినటువంటి గజబింకార్ శ్రీనిత్య(ఆరో తరగతి) కూచిపూడి అత్యుత్తమ ప్రతిభ కనబరచడమే కాకుండా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థినికి పుష్పగుచ్ఛంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సభ్యులను ఓపెన్ స్కూల్లో చేర్చాలి

### అడిషనల్ కలెక్టర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



స్వయం సహాయక సంఘాల్లో పదవ తరగతి ఇంటర్ ఫెయిల్ అయిన సభ్యులందరినీ తెలంగాణ ఓపెన్ స్కూల్లో చేర్పించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. మెప్మా, డిఆర్డిఓ అధికారులు, సిబ్బందితో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, ఉల్లాస్ రిజిస్ట్రేషన్లపై శనివారం కలెక్టరేట్ లోని అడిషనల్ కలెక్టర్ చాంబర్లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ సొసైటీ లో రిజిస్ట్రేషన్ ల గడువు ముంగియకముందే సభ్యురాళ్లందర్నీ మీసేవ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించి ఓపెన్ స్కూల్లో చేర్పించాలని ఆదేశించారు. ఆదివారం సాయంత్రం లోగా అర్హత ఉన్న ప్రతి సభ్యురాలు చేత రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలన్న ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, మెప్మా పీడీ సరూప రాణి, డిపిఎమ్ లు, సిఓలు పాల్గొన్నారు.

## ఓల్డ్ హైస్కూల్ భవనాన్ని సైన్స్ మ్యూజియంగా మార్చాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ఓల్డ్ హైస్కూల్ భవనాన్ని సైన్స్ మ్యూజియంగా విద్యార్థులకు ఉపయోగపడేలా ఆధునికంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలాసత్పతి అధికారులను ఆదేశించారు. అవసరమైన నిధులు కేటాయిస్తామని..పారదర్శకంగా సద్వినియోగం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని పురాతన ఉన్నత పాఠశాల భవనంలో కొనసాగుతున్న సైన్స్ మ్యూజియంను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలిక కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డీఈవో చైతన్య జైనీతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పురాతన పాఠశాల తరగతులను పక్కనున్న నూతన భవనంలోకి వారం రోజుల్లోగా తరలించాలన్నారు. ప్రస్తుతం అక్కడే కొనసాగుతున్న డీసీబీ (ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగం) కార్యాలయం మరోచోటకు, ఓపెన్ స్కూల్ కేంద్రం సీతారాంపూర్ లోని ఎంపీపీఎస్ పాఠశాల సమీప భవనంలోకి తరలించాలన్నారు. ఈ సందర్భంగా సైన్స్ మ్యూజియం కలియ తిరుగుతూ మినీ ప్లానిటోరియం, డైనోసారోస్, ఇతర సైన్స్ పరికరాలు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పురాతన పాఠశాల భవనాన్ని పూర్తిగా సైన్స్ మ్యూజియానికే కేటాయించాలన్నారు. సైన్స్ మ్యూజియంలో రోబోటిక్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆర్ట్ క్రాఫ్ట్స్ కంప్యూటర్ ల్యాబ్ కోసం ప్రత్యేక గదులు, విద్యార్థుల కోసం సెమినార్ హాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించకుండా సకాలంలో మరమ్మత్తులు చేపట్టి పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ అశోక్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## కోరా జాన్సన్ ఉపాధ్యాయులకు అవార్డులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



సెప్టెంబర్ 5న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నగ్నూర లోని కోరా స్కూల్ కి చెంధిన ఎండీ గౌసోద్దీన్, రమేష్,ప్రసూన జాన్సన్ గ్లోబల్ కి చెందిన కవిత ,అశోక్, ఎ.ఎన్.సి. కి చెందిన పావని,సౌమ్యా రాణి లకీ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ట్రస్మా అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా బహుమతిని శనివారం అందుకున్నారు. ఈ సందర్బంగా పాటశాల చైర్మన్ కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డిలు అవార్డు అందుకున్నా ఉపాధ్యాయులకి శుభాకాంక్షలు తెలియ జేసారు. ఈ సందర్బంగా హరికృష్ణ,సంతోష్ రెడ్డిలు మాట్లాడుతూ అన్నీ వృత్తుల్లోకంటె ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదన్నారు. విద్యార్థుల భావి భవిష్యత్తుకు పునాధి వేసే వారు ఉపాధ్యాయులని తెలిపారు.

## ఎంపీటీసీల ఓటర్ జాబితా

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని ఎంపీటీసీల ఓటరు జాబితాను పోలింగ్ బూత్ వివరాలను నోటీసు బోర్డుపై ప్రకటించినట్లు మండల ప్రజాపరిషత్ అధికారి కృష్ణ ప్రసాద్ తెలిపారు. మండలంలోని 13 మండల ప్రాదేశిక స్థానాలలో ఓటర్ జాబితాను నోటీస్ బోర్డ్ పై ఉంచినట్లు పేర్కొన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో 8వ తారీకు లోపు అభ్యంతరాలు తెలియజేయాలి 9వ తేదీన పరిశీలించి అట్టి జాబితాను 10వ తారీఖున ఎన్నికల అధికారులకు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాఘవేంద్ర రెడ్డి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీలైనప్పుడే రేషన్ పోస్తాం

### రేషన్ డీలర్ నిర్ణయంపై ప్రజల ఆగ్రహం

మంథని రూరల్ , ప్రభాతవార్త:

మంథని మండలంలోని ఓ గ్రామ పంచాయతీ పరిధిలో రేషన్ డీలర్ రెండు రోజులు మాత్రమే రేషన్ బియ్యం పోస్తామని వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలకు తెలియజేయడంతో ప్రజలందరూ పనులు మానేసుకొని ఉదయం 6 గంటలకు రేషన్ షాప్ ముందు బార్లు తీశారు. కొంతమంది ప్రజలు రేషన్ డీలర్ ను ప్రశ్నించగా నా దగ్గర కాంట పాడైపోయింది వేరే వాళ్ళ దగ్గర నుండి తీసుకోవచ్చాను అని సమాధానం ఇస్తున్నాడు రేషన్ బియ్యం ప్రతినెల ఒక్కటోవ తారీకు నుండి 15 తారీకు వరకు పొయ్యాలి కానీ నాకు అడ్డు చెప్పే వారే లేరని డీలర్ యజమాని తనకు వీలున్న సమయంలో ప్రజలకు బియ్యం పంపిణీ చేస్తున్నాడు. ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు గోదాం ఆఫీసర్ అధికారులు స్పందించి సంబంధిత డీలర్ షిప్ ను రద్దు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఓటర్ల, పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం విడుదల చేయడం జరిగిందని హుజూరాబాద్ మండల అభివృద్ధి అధికారి



తూర్పాటి సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటర్ల జాబితా చర్చించడానికి ఈనెల 8న హుజూరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు, ఈ జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వాటిని తెలియజేయాలని కోరారు. సోమవారం జరగబోయే రాజకీయ పార్టీల నేతలతో జరిగే సమావేశంలో అభ్యంతరాలను, సూచనలను తెలియజేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు చేసే ప్రయత్నాలకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఎంపిఓ సతీష్ కుమార్, సూపరిండెంట్ వేణు గోపాల్, పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన హుండీ లెక్కింపు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన హుండీ లెక్కింపు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి జరుగుతుంది. శనివారం దేవాదాయ,



ధర్మదాయ పరిశీలకులు పి సత్యనారాయణ, ఆలయ ఈవో కె. సుధాకర్, ఆలయ కమిటి చైర్మన్ ఇంగిలి రామారావు సమక్షంలో హుండీ లెక్కింపు సాంప్రదాయబద్ధంగా జరిగింది. మొత్తం హుండీ ఆదాయం రూ. 8,59,961 ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కిషన్ రెడ్డి, నాగరాజ్, గోపాల్ రెడ్డి, మల్లేష్, ఆలయ అర్చకులు వంశీధరచార్యులు, నవీన్ కుమార్ శర్మ, ఆలయ సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్ రావు, ప్రవీణ్, రమేష్, రాజేందర్ లతో పాటు శ్రీరామ సేవా సమితి, అన్నపూర్ణ, ఆర్యవైశ్య సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# విదేశీ పత్తి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకాల రద్దును ఉపసంహరించుకోవాలి

## -- మిల్కూరి వాసుదేవ రెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

సామ్రాజ్యవాద అమెరికా దేశ ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విదేశీ పత్తి దిగుమతులపై 11 సుంకాన్ని రద్దు చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ



కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వదేశీ పత్తి రైతులను నట్టేట ముంచేందుకు పూనుకున్నదన్నారు. శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా వద్ద ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ, సుంకాల రద్దు జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ మన దేశం నుండి ఎగుమతి చేసే అన్ని రకాల వస్తువులపై అమెరికా దేశం 25 నుండి 50 టాక్స్ పెంచితే మన కేంద్ర ప్రభుత్వం ఉన్న 11 టాక్స్ రద్దు చేయడంతో మన దేశ పత్తి రైతులు అనేక ఇబ్బందులు పడతారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను పార్టీలకతీతంగా రైతులు ఎండగట్టాలని, రైతులంతా ఐక్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం అశోక్, కోశాధికారి బాసిర సంపత్ రావు, మండల అధ్యక్షులు కాయిత లింగారెడ్డి, నాయకులు క్రాంతి కుమార్, పుల్ల కర్ణాకర్, ఎన్. కుమార్, వి. రమేష్, సిరికొండ పోచయ్య, ఎండి. ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

# రాష్ట్ర స్థాయిలో కెవికె ముందంజ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

వ్యవసాయ సాంకేతిక అను ప్రయోగ పరిశోధన సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుండి 4వ తేది వరకు 2024 వ సంవత్సరానికి సంబంధించి కృషి విజ్ఞాన కేంద్రం, వెల్లూరు, తమిళనాడులో వార్షిక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జోన్ 10 పరిధిలోని తెలంగాణ, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన 72




కృషి విజ్ఞాన కేంద్రాలు పాల్గొని 2024 వ సంవత్సరంలో వారు చేసిన ప్రగతిని వివరించారు. ఇందులో భాగంగా 2024వ సంవత్సరంకు సంబంధించి కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంటకు జోనల్ స్థాయిలో మూడవ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు రావడం జరిగింది. ఈ ప్రశంసా పత్రాన్ని కెవికె సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర రావు, కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ షేక్.ఎన్. మీరా డైరెక్టర్, అటారీ, జోన్ 10, హైదరాబాద్ డాక్టర్ భారతి హరిశంకర్ వైస్ ఛాన్సలర్, అవినాశిలింగం విశ్వవిద్యాలయం, తమిళనాడు చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కెవికె ప్రధాన కార్యదర్శి విజయ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ గుర్తింపు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బాధ్యతను మరింత పెంచిందని, రాబోయే రోజుల్లో జిల్లా రైతాంగానికి మరింత సేవలందించాలని కోరారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతను సత్కరించిన ప్రిన్సిపాల్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హైదరాబాద్ లోని శిల్ప కళ వేదిక లో జరిగిన గురు పూజోత్సవ కార్యక్రమంలో డాక్టర్ నీలి వాసవి కి ప్రభుత్వం అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు వాసవిని ఘనంగా సత్కరించారు. డాక్టర్ వాసవి గత 15 ఏళ్లుగా రసాయనశాస్త్రం సహాయ ఆచార్యురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ భూగర్భజలాలు, నేలపై ఘన వ్యర్థాలు, లీకేజీ ప్రభావం, సుస్థిరమైన నిర్వహణకు మార్గాలు అనే అంశంలో సిద్ధాంత వ్యాసం సమర్పించి తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందారు. ఘన వ్యర్థాల నిర్వహణ, నీటిపై వీటి దుష్ప్రభావాలు అనే శీర్షికపై పుస్తకాన్ని ప్రచురించారు. విద్యార్థుల అభ్యున్నతి లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఓవైపు బోధిస్తూనే డిగ్రీ అనంతరం భవిష్యత్తు కార్యాచరణ పై ప్రత్యేక సదస్సులతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉత్తమ ఫలితాల సాధనకు కళాశాలలో ప్రత్యేక తరగతులు బోధించారు. విద్యార్థుల్లో అన్ని అంశాలపై ఆసక్తి పెంచేలా పరిశోధనల వైపు ప్రోత్సహించారు. వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడి పరిస్థితులపై అవగాహన కల్పించారు. సుస్థిర పర్యావరణం, ఎన్ఎస్ఎస్ భాగస్వామ్యంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీతను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలువ కుంట రామకృష్ణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# బొమ్మకల్ వాసికి తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకునిగా ఎంపిక

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన పర్లపల్లి రాజు ప్రస్తుతం ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల జగిత్యాలలో ఎన్సిసి అధికారిగా విధులు నిర్వహిస్తు, జంతుశాస్త్ర విభాగ లెక్చరర్ గా పని చేస్తున్న పర్లపల్లి రాజు కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎన్నికయ్యారు. సెప్టెంబర్ 5 రోజున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, శాతవాహన ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, తెలంగాణ కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా పర్లపల్లి రాజు ను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరిగెల అశోక్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ సాయి మధుకర్, గోవర్ధన్, సురేందర్, ఏవో, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

పర్లపల్లి రాజు బొమ్మకల్ గ్రామం సైదాపూర్ మండలం కరీంనగర్ జిల్లాలో జన్మించారు. డిగ్రీ బిఎస్సి సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కాలేజ్ కర్నూల్ లో పూర్తి చేశారు. ఎమ్మెస్సీ కాకతీయ యూనివర్సిటీలో పసుపు పంటల పై ఆశించే కీటకాల వైవిధ్యం రకాలపై పరిశోధన ప్రొఫెసర్ వెంకయ్య ఆధ్వర్యంలో పూర్తి చేశారు. పరిశోధన గ్రంథాన్ని కాకతీయ యూనివర్సిటీలో సమర్పించారు. గత 14 సంవత్సరాలలో ఎన్ఎస్ఎస్ అధికారిగా అనేక గ్రామాల్లో శీతాకాల శిబిరాలు నిర్వహించి ప్రజల్లో వ్యాధుల పట్ల, మూఢనమ్మకాల పట్ల అవగాహన కల్పించారు. అనేక రక్తదాన శిబిరాలు ద్వారా ఆపదలో ఉన్న వారికి రక్త దానం చేశారు. అలాగే తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం అనేక వందల మొక్కలు నాటారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలను సమర్పించారు. వివిధ హైదరాబాద్ సెమినార్ లో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈయన చేసిన పరిశోధనలకు గాను మూడు పేటెంట్ హక్కులను పొందారు. వీరు బోధించిన కాలంలో విద్యార్థులు అనేకులు ప్రభుత్వ, పరిశోధనల రంగంలోకి అవకాశాలు అంది పుచ్చుకొని ఎదిగారు. ఎన్సిసి లెఫ్టినెంట్ అధికారిగా గత ఐదు సంవత్సరాలుగా అనేక మంది ఎన్సిసి క్యాడేట్లను త్రివిధ దళాల్లో, పోలీస్ రంగంలో జాతీయస్థాయిలో ఉద్యోగాలు పొందడంలో మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బొమ్మకల్ వాసులు రాజు స్నేహితులు డాక్టర్ రమేష్, కుమారస్వామి, టీచర్ ఆర్. స్వామి, ఆర్. తిరుమల్, బద్రీష్, చక్రపాణి, కాంతమ్మ అభినందించారు.



# మోసం చేయడమే కాంగ్రెస్ నైజం

- రైతులను కన్నీరు పెట్టిస్తున్న రేవంత్ సర్కార్
- రామగుండంలో రోడ్ల వెడల్పు పేరిట కక్షసాధింపు చర్యలు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలు చరమగీతం
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

గోదావరిఖని, ప్రభాతవార్త:

కాంగ్రెస్ అంటేనే మోసమని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ విమర్శించారు. మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు. ఎన్నికల ముందు 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యారన్నారు. శనివారం గోదావరిఖనిలోని ఆయన నివాసంలో పాలకుర్తి మండలం తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నెరిమట్ల పెద్ద మల్లేశం, నెరిమట్ల శ్రీనివాస్, నెరిమట్ల రాయపోషం, మిట్ట రాజయ్య, తీగల స్వామి బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో అభయహస్తం పేరిట హామీలిచ్చి అధికారంలోకి వచ్చినా తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కెసిఆర్ పాలనలో సంతోషంగా ఉన్న తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ పాలనలో అరిగోస పడుతున్నారని అన్నారు. యూరియా కోసం నానా కష్టాలు పడుతున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజలంతా కెసిఆర్ పాలన కోరుతున్నారని, మళ్లీ కేసీఆర్ సిఎం అయితేనే రాష్ట్రం సుభిక్షంగా



ఉంటుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ పరిపాలనలో అరిగోస పడుతున్నారని, యూరియా కోసం రోడ్డుపైకి రైతుకు రావాలసిన దుస్థితి ఏర్పడిరదన్నారు. రేవంత్ సర్కార్ రైతులను కన్నీరు పెట్టిస్తున్నారని చెప్పారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రోడ్డు వెడల్పు పేరిట రామగుండం ఎమ్మెల్యే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. క్వాటర్లు, కట్టడాలు, చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చడం తప్ప ఇక్కడ చేసింది ఏమీ లేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో తాము ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజల మౌలిక వసతుల కోసం 100 కోట్ల నిధులను తీసుకురావడం జరిగిందని చెప్పారు. కేసీఆర్ పాలనతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముల్కల కొమురయ్య, బండి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, బండి శ్రీనివాస్, చెలకపల్లి శ్రీనివాస్, రాజన్న, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## విద్యార్థులు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

రామగుండం ఎమ్మెల్యే

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:




విద్యార్థులు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని రామగుండం ఎమ్మెల్యే అన్నారు. గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం శనివారం ముగిసింది. ఈ ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చి దిద్దడానికి తాను కృషి చేస్తున్నానని అన్నారు. రానున్న రోజుల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాల, 250 కోట్ల రూపాయలతో అత్యాధునిక సౌకర్యాలతో సమీకృత పాఠశాల నిర్మించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని, జీవితంలో, ఉన్నత శిఖరాలు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, యూనివర్సిటీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ప్రసాద్, సాంబశివరావు, కిరణ్మయి, నరేష్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దామర కొండ శంకర్, వివిధ కళాశాల వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇసుక లభ్యత పై సర్వే రిపోర్ట్ తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మైనింగ్ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సకాలంలో ఇసుక లభ్యతపై సర్వే రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మైనింగ్ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇసుక లభ్యత సంబంధించి జిల్లా సర్వే నివేదికను రెవెన్యూ శాఖ, మైన్స్ అండ్ జియాలజి, టిజిఎండిసి, గ్రౌండ్ వాటర్, అటవీశాఖ, నీటి పారుదల శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా పరిశీలించి అక్టోబర్ 1 నాటికి ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సర్వే రిపోర్ట్ ఆధారంగా లీజులు అనుమతి ఇవ్వడం జరుగుతుందని, ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు లభిస్తాయని, నిబంధనల ప్రకారం సర్వే రిపోర్ట్ కట్టుదిట్టంగా తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ తమకు సంబంధించిన నివేదికలను సెప్టెంబర్ 15 లోపు అందజేయాలని తద్వారా తుది నివేదిక అక్టోబర్ 1 నాటికి సిద్ధం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఏడి మైన్స్ శ్రీనివాస్, లావణ్య, శివయ్య, శ్రీనివాస్, బావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

## ప్రతిభ కనబరిచిన గాయత్రి విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు ఎ.సింధు 100 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్‌లో బంగారు పతకం, బి.అక్షిత 400 మీటర్ల రన్నింగ్‌లో బంగారు పతకం, కె.శ్రీనాథ్ 200మీటర్ల రన్నింగ్‌లో బంగారు పతకం, ఎ.లాస్యప్రియ షార్ట్ పుట్‌లో కాంస్య పతకం, వరసిద్ధు షార్ట్ పుట్‌లో కాంస్య పతకం గెలుపొందారు. వీరు ఈ నెల 9, 10, 11వ తేదీలలో జరిగే జోనల్ స్థాయిలో క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను గాయత్రి విద్యా సంస్థల చైర్మెన్ అల్లంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్, బి.మంజుల శనివారం ప్రత్యేకంగా అభినందించారు.

## గంగమ్మ ఒడిలోకి గణనాధుడు

గోదావరిలో ఘనంగా గణేష్ నిమజ్జనం

గోదావరిఖని, ప్రభాతవార్త:



వాడవాడలా కొలువుదీరిన గణపతులను శనివారం ఉదయం వరకు గోదావరిలో నిమజ్జనం చేశారు. ముందుగా వినాయకులకు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనా లపై కూర్చోబెట్టి మేళతాళాల మధ్య గణేశుని ని సాయంత్రం 3గంటల నుంచి రాత్రి వరకు వినాయక విగ్రహాల నిమజ్జనం గోదావరిలో నిమజ్జనం చేశారు. వినాయకుడి వాహనం ముందు చిన్న పిల్లలు, వృద్ధులు అని తేడా లేకుండా అందరూ ఆనందంగా డాన్సులు వేస్తూ గణనాధునికి ఘనంగా శోభయాత్ర జరిపించారు. 5ఇంక్లైన్ ఏరియా గోదావరిఖని లో సుమారు30 సంవత్సరాల నుండి ఉషోదయ మిత్ర మండలి పేరు మీద మొదట చిన్న గల్లీ వినాయక మండపం వేసి ఆకుల సురేష్ అనే భక్తుడు 1995 వ సంవత్సరం లో వ్యవస్థాపించాడు. కొన్ని సంవత్సరాల తరువాత ఆకుల సురేష్ అతని పిల్లల చదువు దూరం వెళ్లిపోయారు. అది అలానే వాడలో ఉన్న వారు అందరూ కలిసి ప్రతి ఏటా గణేష్ ని పెట్టి పూజలు నిర్వహిస్తున్నారు. ఎక్కడ ఉన్నా ఆకుల సురేష్ ప్రతి ఏటా గణేశుని మండపం వద్దకు వచ్చి పూజలు నిర్వహిస్తారు.

**ఈ సందర్భంగా ఆకుల సురేష్ మాట్లాడుతూ..**

తాను అందుబాటులో లేకపోయినా వాడలో ఉన్నటువంటి భక్తులు తన తోటే ఆగకూడదనే సంకల్పంతో ప్రతి వినాయక చవితి సందర్భంగా తను ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుడిని పెట్టి పూజలు నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. అనంతరం ఆకుల సురేష్ దంపతులకు శాలువలతో సత్కరించి, చిరు జ్ఞాపకని ఉషోదయ మిత్రమండలి కమిటీ సభ్యులు అందజేశారు.

## 48 మందికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కారం

జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలో 48 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించేందుకు జాబితా సిద్ధంచేశామని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా పాఠశాల విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న 48 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించుటకు జాబితా విడుదల చేశామని అన్నారు. ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు సెప్టెంబర్ 8న మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే సత్కార కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

కరీంనగర్ డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలో మైక్రో బ్రూవరీల (బీర్ల తయారీ) ఏర్పాటుకు ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మహిపాల్ రెడ్డి తెలిపారు. రూ.లక్ష చలానాతో పాటు ఎంబి 1ఎ దరఖాస్తు ఫారం, స్వీయ ధ్రువీకరణ పత్రం (ఆధార్ లేదా పాన్ కార్డు), సంస్థ రిజిస్ట్రేషన్ ప్రతి, 2లెసెన్స్ ప్రతులను ఈనెల 25లోపు కరీంనగర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## మైక్రో బ్రూవరీల ఏర్పాటును విరమించుకోవాలి

ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరీల ఏర్పాటు కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి మైక్రో బ్రూవరీ ఏర్పాటు కార్యక్ర మాన్ని విరమించుకోవాలని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో లేని శ్రద్ధ తెలంగాణ ప్రాంతంలో మద్యాన్ని ఏరులై పారించడాని కి చిత్తశుద్ధి చూపించడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మద్యం, మత్తు పదార్థాల వల్ల యువత చెడు మార్గాల వైపు పయనిస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరీల ఏర్పాటు కోసం ఎక్సైజ్ శాఖ ఏర్పాటు చేయడమంటే కార్పొరేషన్ ప్రాంతంలో మరింత మద్యం ఏరులై పారే ప్రమాదం ఉందని సూర్య ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం కార్పొరేషన్‌లో ఇప్పటికే గల్లీకో వైన్ షాప్ ఏర్పాటు చేయడంతోపాటు వందల బెల్ట్ షాపులు ఇల్లీగల్‌గా నడుస్తున్న లెటువంటి చర్యలు తీసుకోకుండా అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న ఎక్సైజ్ శాఖ మైక్రో బ్రూవరి విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని సూర్య డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరీ ఏర్పాటు వెనక్కి తీసుకోకపోతే ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులను హెచ్చరించారు.

## నర్సింగోచు ఆంజనేయులుకు గురుబ్రహ్మ అవార్డు ప్రధానం

చొప్పదండి ప్రభాత వార్త,




చొప్పదండి పట్టణంలోని వీణ దరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న నర్సింగోజు ఆంజనేయులు గురుబ్రహ్మ అవార్డుకు ఎంపికయ్యారు ఈ మేరకు శ్రీరామానుజన్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో ఈ అవార్డును లోక్సత్తా నాయకులు జయప్రకాష్ నారాయణ ప్రచారం చేశారు గత కొన్ని సంవత్సరాలుగా విద్యారంగానికి ఆంజనేయులు విశిష్ట సేవలను అందించినందుకు గుర్తించి గురుబ్రహ్మ అవార్డును అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆయనను ప్రత్యేకంగా అభినందించారు

## ఆటపాటలతో వినాయక నిమజ్జనం

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,



నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక నిమజ్జనాన్ని భక్తులు ఆటపాటలతో ఘనంగా నిమజ్జనం చేశారు ఈ మేరకు నగరంలోని మీనాక్షి సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలోని వైద్యులు ఆసుపత్రి ఆవరణలో నెలకొల్పిన వినాయక మండపం ముందు ఆటపాటలతో డ్యాన్సులతో ఆకట్టు కున్నారు ఆసుపత్రి ప్రముఖ వైద్యులు రవికుమార్ ఆస్పత్రి సిబ్బంది చేసిన భక్తి నృత్యాలు ఆటపాటలు పలువురుని ఆకట్టుకున్నాయి అనంతరం వినాయక నిమజ్జనాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవికుమార్ డాక్టర్ సదానందం డాక్టర్ పవన్ కుమార్ ఆసుపత్రి ఇన్చార్జి ఎడ్ల కిషోర్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు

## సైనిక్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ సైనిక పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాళహస్తి తో పాటు ఉపాధ్యాయ సిబ్బందిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ బూత్కూరి శంకర్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన ఉపాధ్యాయ జన్మదినంగా జరుపుకోవడం అర్హనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రమోద్ లింగయ్య పేరెంట్స్ కమిటీ సభ్యులు దాసరపు సంపత్ కాంపల్లి రాఘవ బోయిని సదన్న సురేందర్ వరప్రసాద్ శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వసేన ఆధ్వర్యంలో లడ్డు లక్కీడ్రిప్ ద్వారా కొండ సతీష్ దంపతులు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



పట్టణంలో పోచమ్మవాడకు చెందిన విశ్వసేన ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులలో భాగంగా లడ్డుడ్రిప్ ఇస్కాన్ టెంపుల్ వినాయకుడు వారి లక్కీడిప్ ద్వారాకి శివవీదికి చెందిన కొండ సతీష్ దంపతులకి దంపతులు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి.

జూలపల్లి,ప్రభాతవార్త:



పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందు ప్రతి ఏటా ప్రభుత్వం కోట్లాది నిధులు కేటాయించిన జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిహెచ్ సంపత్ లాంటి అధికారుల వల్ల ప్రభుత్వ లక్ష్యం అబాసు పాలవుతుందని రోగులు ఆరోపిస్తున్నారు. జూలపల్లి మండల కేంద్రానికి చెందిన రోగులు ఎస్.సత్యవ్వ, నిర్మల ఇద్దరు అనారోగ్య కారణాల వల్ల వైద్యం కొరకు ఆసుపత్రికి వెళ్తే గత మూడు రోజుల క్రితమే మీకు మందులు ఇచ్చాను.నేను మీకు వైద్యం అందించలేను కరీంనగర్ పెద్ద ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేసుకోవాలని సూచించారు.ఈ విషయంతో ఆందోళన చెందిన సత్యవ్వ కుమారుడు మహిపాల్ కరీంనగర్ పెద్ద ఆసుపత్రికి వెళ్లేంత ఆరోగ్యం క్షీ ణించిందా అసలు వ్యాధి నిర్ధారణ చేశారా అని ప్రశ్నించగా ఏడు సంవత్సరాలుగా నన్ను అడిగిన వాళ్లు లేరు ఏం చేసుకుంటావో ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో నా విధులకు ఆటంకం కలిగించావని కేసు పెడతానని బెదిరించారు.దీంతో పై విషయం గురించి జిల్లా వైద్యాధికారిణి వాణిశ్రీ కి సదరు వైద్యుడు సూచించిన ప్రిస్క్రిప్షన్ వాట్సాప్ ద్వారా పంపించి విషయం తెలుపగా బిపి,షుగర్ సాధారణంగానే ఉన్నవి నీరసానికి గ్లూకోస్ పెడితే సరిపోతుందనీ అన్నారు.రోగులతో దురుసుగా ప్రవర్తిస్తూ ప్రశ్నిస్తే కేసులు పెడతానని బెదిరిస్తున్న విషయం తెలుపగా విచారణ చేసి సదరు వైద్యుని పై శాఖపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.గత నెల 29న జిల్లా వైద్యాధికారిణి అన్న ప్రసన్న కుమారి బదిలీ కాగా డా.వాణిశ్రీ విధులు చేపట్టిన సమాచార హక్కు చట్టం సూచికలో పేరు ఫోన్ నెంబర్ మార్చకపోవడం ఆయన నిరక్ష్యాన్లికి అద్దం పడుతుంది

## జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్

**గోదావరిఖని, ప్రభాతవార్త.** ఈ నెల 15, 16 తేదీల్లో గోదావరిఖనిలో జరుగనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ పిలుపు నిచ్చారు. గోదావరిఖని శ్రామిక భవన్లో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండిరగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల చేయాలని, అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని, పెండిరగ్లో ఉన్నటువంటి బెస్ట్ అవైలబుల్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను, అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థుల సమస్యలపై ఈ శిక్షణా తరగతుల్లో చర్చించబోతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులను జయప్రదానికై విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు అభ్యుదయవాదులు, హార్దిక, ఆర్థిక సహకారాలు అందించి ఈ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, నాయకులు రాజుకుమార్, శివ, శశివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

## మాల మహానాడు నియోజకవర్గం ఇన్చార్జిగా కునమల్ల చంద్రయ్య

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మాల మహానాడు నాయకులు కున మల్ల చంద్రయ్య చొప్పదండి జాతీయ మాల మహానాడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియామకం అయ్యారు ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు కాడ శంకర్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు ఈనెల 8న నిర్వహించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని సూచించారు ప్రతి మాల ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా కునమల్ల చంద్రయ్య మాట్లాడుతూ నియోజకవర్గం నలుమూలల నుండి మాల సోదరులు లు ఈనెల 8న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి తరలిరావాలని పిలుపునిచ్చారు

## ఉత్తమ ఉపాధ్యాయులుగా సిద్దార్థ ఉపాధ్యాయులు

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయులను ఉత్త ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి తస్మా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ మేరకు పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయునిగా విధులను నిర్వర్తిస్తున్న పబ్బులత తెలుగు ఉపాధ్యాయునిగా విధుల నిర్వర్తిస్తున్న ఎలుక యాదయ్యలను జిల్లా కలెక్టర్ పామేల సత్పతి అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు

## కూర్మాచలం రత్నాకర్ కు ఘన సన్మానం

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన కూర్మాచలం రత్నాకర్ ను ఘనంగా తస్మాఆధ్వర్యంలో సన్మానించారు 30 సంవత్సరాలకు పైగా విద్యారంగంలో విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు చూపిన



ఆయన సేవలను గుర్తించి ట్రస్మా అధిష్టానం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## ఆదర్శయూత్ గణపతి లడ్డును రూ. 76,116 దక్కించుకున్న మనోహర్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ఆదర్శయూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని మండపం వద్ద నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాటలో రూ. 76,116 పాట పాడి అల్లూరి మనోహర్ రెడ్డి దంపతులు గెల్చుకున్నారు. వినాయక కొలువు దీరిన సమయంలో ఇక్కడ లడ్డూని ఆదర్శ యువజన సంఘ సభ్యులు 6 కిలోల లడ్డూను తయారు చేయించారు. ఇక్కడ ఇంకో ప్రత్యేక ఉంది. ఇక్కడ లడ్డు గెలుచుకున్నవారికి కోరిన కోర్కెలు తీరుతున్నయన్న నమ్మకంతో మండలంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడి లడ్డుకు అంత క్రేజ్ ఉందని భక్తులు నమ్మడంతోనే లడ్డును అత్యధిక సరైన సరే లడ్డును దక్కించుకోవాలని భక్తులు పోటీ పడుతున్నారు. కాగా గణేష్ ఉత్సవాలు ముగింపు రోజు ప్రతి సంవత్సరం గణపతి లడ్డును నిర్వాహకులు ప్రతి సంవత్సరం వేలం వేస్తున్నారు. యూత్ అధ్యక్షుడు అల్లూరి గణేష్ మాట్లాడుతూ.. లడ్డు వేలంలో వచ్చిన డబ్బులు పేదవారికి ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. నవరాత్రులు రాత్రి నిత్యాన్నదానం చేసామని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రికి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గ పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వేములవాడకు వచ్చిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తేనెటి విందులో పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



చందుర్తి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కాగా ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో కృష్ణారెడ్డిని శాలువాతో సన్మానించారు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కుసుంబ జనార్దన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గడ్డం దేవయ్య, అజయ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలానికి 8మంది గ్రామ పరిపాలనాధికారుల నియామకం

చందుర్తి సెప్టెంబర్ 6 ప్రభాత వార్త:

చందుర్తి మండలానికి 8 మంది గ్రామపరిపాలనాధికారులు శనివారం చందుర్తి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూవ్యవస్థకు పూర్వ తీసుకురావడానికి గ్రామ పాలన అధికారులను నియమించింది, రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన పేరుతో గ్రామాల్లో పని చేసిన వీఆర్వోలను గబీఆర్ఎస్ ప్రభుత్వం తొలగించింది. కాగా క్షేత్ర స్థాయిలోపని చేసేందుకు సిబ్బంది లేక పోవడంతో రెవిన్యూఇన్స్పెక్టర్లపై పని భారం అధికమవుతోందని భావించిప్రభుత్వం తాజాగా గ్రామ పరిపాలనాధికారులను నియమించడంతో రెవిన్యూ సేవలు అందుబాటులోకి రానున్నాయి,. చందుర్తి మండలంలో ఎనిమిది కస్టర్లకు, రెవిన్యూ గ్రామాలకు గ్రామ పాలన అధికారులను నియమించింది, మల్యాలకు చాందుపాషా, చందుర్తికి చంద్రయ్య, తిమ్మాపూర్, ఆనంతపల్లెకు లత, మర్రిగడ్డ, ఎన్గల్ కు .మాధవి, జోగాపూర్, లింగంపేటలకు శారిమిప్రశాంతి, సనుగులకు బాస్కర్, బండపల్లికి ఏ.రాజయ్య, మూడపల్లికి నర్సుడలను గ్రామపరిపాలనా ధికారులను నియమించినట్లు చందుర్తితహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

## రాజన్న ఆలయ ఈఓకు సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ)గా బాధ్యతలు స్వీకరించిన రమాదేవిని ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవికి శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధులతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ అందజేత

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన సొంత నిధులతో వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ ను అందించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ వెహికల్ ఇంఛార్జి సొంబాయిపల్లి శ్రీనివాసరెడ్డి శనివారం అంబులెన్స్ తోపాటు వాటికి సంబంధించిన పత్రాలను వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ పెంచలయ్యకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో రోగులకు అత్యవసర సేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడనుంది. బండి సంజయ్ గతంలోనూ వేములవాడ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్ద ఎత్తున వైద్య పరికరాలను అందించారు. గతంలో తన పుట్టినరోజు సందర్భంగా సొంత ఖర్చులతో వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.3 కోట్ల విలువ గల వైద్య పరికరాలను అందించారు. కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి పెద్ద ఎత్తున మెడికల్ ఎక్విప్ మెంట్లను అందించారు. కరోనా సమయంలోనూ వేలాది మందికి రెమిడిసివర్ ఇంజక్షన్లను, పీపీఈ కిట్లను అందజేసి ప్రాణం పోశారు. బీజేపీ సురక్షా పేరిట వేలాది మందికి ఉచితంగా కాన్సన్ట్రేటర్స్, రక్త దానం చేశారు. త్వరలోనే కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సీఎస్సార్) కింద దాదాపు రూ.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందించేందుకు ప్రతిపాదనలను కూడా సిద్ధం చేశారు. అతి త్వరలోనే ఆయా పరికరాలను వేములవాడసహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు అందించనున్నారు

# వేములవాడ వార్త



## బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4.57 కోట్ల నిధులు మంజూరు

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి రోడ్డుపై నుండి కుక్కల గండి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 4 కోట్లు 57 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది..ఈ నిధుల మంజూరుతో కుక్కల గండి తండా ప్రజలు, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఏర్పాటు వల్ల తండాకు వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగిపోనున్నట్లు, గ్రామ అభివృద్ధికి ఇది ఎంతో సహాయపడనుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తండాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి తండాకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని తమ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.బీటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా మానాల ఉపాధ్యాయుడు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మానాల కు చెందిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బొగ్గారపు నవీన్ ఎంపిక అయినట్లుగా మండల విద్యాధికారి రామకృష్ణ తెలిపారు.వీరిని జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా విద్యాశాఖాధికారి వినోద్,ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఘనంగా సన్మానించి సర్టిఫికెట్, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయ సిబ్బంది స్వప్న, హన్మాండ్లు, వెంకటలక్ష్మి ృ,శ్రీధర్, జయశ్రీ, స్వరూపారాణి అభినందనలు తెలియజేశారు.

## ఎన్గల్‌లో వెలగని విధి దీపాలు

చందుర్తి సెప్టెంబర్ 6 ప్రభాత వార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో వీధి దీపాలు వెలగకపోవడంతో గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం జంక్షన్ వద్ద,పలు కాలనీలలో విధి .దీపాలు రాకపోవడంతో చీకట్లో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు నిరంతరం పాటుపడాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలంలోని లక్ష్మారిపల్లి, రేబల్లె పాఠశాలను శనివారం రికార్డులను పరిశీలించారు. ముందుగా పాఠశాల విద్యార్థుల హాజరు పట్టికలను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. సర్కారు పాఠశాలలో మౌళిక వసతులు కల్పించే విధంగా చేస్తున్నారన్నారు. అనంతరం గ్రంథాలయంలో ఎన్ని పుస్తకాలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాలకు రాకుంటే విద్యార్థుల వివరాలు తెలుసుకొని ఇంటింటికి వెళ్లి బండిపై కుర్చీలో పెట్టుకొని పాఠశాలకు తీసుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీవిద్య, పి.సాయినాథ్‌రెడ్డి, నాంపెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి నేతలు పాలాభిషేకం

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు.దేశంలో పేద మధ్యతర గతి ప్రజలకు లాభం చేకూర్చేలా జీఎస్టీ స్లాబుల్లో మార్పులు చేసినందుకు గాను మండల బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి, భాస్కరాచారి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ఆధ్వర్యంలో చేస్తు న్న సంస్కరణలు కేవలం మౌలిక సదుపాయల కల్పనే కాకుండా ప్రజా సంక్షేమం కోసం ఎంతటి ధైర్యాన్ని అయిన చేయడానికి సిద్ధంగా ఉందని మరో సారి నిరూపించారని తెలిపారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జిఎస్టి స్లాబుల్లో మార్పులు చేయడం ఒకింత ప్రభుత్వ ఖజానాకి నష్టం కలిగినా పేద మధ్య తరగతి ప్రజలకి పెరిగిన ధరల మూలంగా ఈ స్లాబుల్లో మార్పులు చెయ్యటం మూలానా లాభం చేకూరుతుందని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ



ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతుంటే ఇలాంటి నిర్ణయం సాహసపేతంతో కూడిన పని అన్నారు.ముఖ్యంగా పెన్నులు,నోటుబుక్స్ లాంటి వాటిపై ఇన్సూరెన్స్ లపై పూర్తిగా జిఎస్టి నుండి మినహాయించడం గొప్ప విషయం అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ఆలోచిస్తుందని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ,ఆర్థిక మంత్రివర్యులు నిర్మలా సీతారామన్, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు మానకొండూర్ మండల ప్రజల పక్షాన, బీజేపీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## ముదిరాజ్ హక్కుల సాధన సభను విజయవంతం చేయండి

మానకొండూర్: ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఈ నెల 10వ తేదీన జరిగే ముదిరాజ్ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని, సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను శనివారం తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి నాయకులు మానకొండూర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ... కామారెడ్డి డిక్లరేషన్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఏ కు మార్చాలని డిమాండ్ చేశారు.మత్స్యకారులకు అనుకూలంగా చట్టాలు తీసుకురావాలని వాటిని సాధించుకోవడానికి ముఖ్య ఉద్దేశంతో కరీంనగర్లో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు 1000 మంది సభకు తరలివస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కునాచుల మహేందర్ ముదిరాజ్,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా వైస్ చైర్మన్ పెసరు కుమారస్వామి ముదిరాజ్,తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా ప్రధాన



కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్,జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి తిరుపతి ముదిరాజ్,డప్పు ఎస్ జిల్లా డైరెక్టర్ పప్పు సమ్మయ్య ముదిరాజ్,జిల్లా కార్యదర్శులు ఎరవేని రామాంజనేయులు ముదిరాజ్,గట్టు శ్రీధర్ ముదిరాజ్,బాలెంకి మల్లేష్ ముదిరాజ్,నియోజకవర్గ ఇంచార్జి కీసరి సదానంద్ ముదిరాజ్,జిల్లా అధికార ప్రతినిధులు మోటం సంపత్ ముదిరాజ్,పిల్లి రవి ముదిరాజ్,మండల అధ్యక్షులు బోయిని వెంకటేష్ ముదిరాజ్,మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు నూనె తిరుపతి ముదిరాజ్,కోలాని మహేష్ ముదిరాజ్,పిల్లి సంపత్ ముదిరాజ్,కీసరి శంకర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారం అందుకున్న ఓసిపి1

**అభినందించిన ఆర్.జి త్రీ జి.ఎం**

రామగిరి, ప్రభాతవార్త:



2023-24 సంవత్సరానికి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ గనుల స్టార్ రేటింగ్ లో భాగంగా రామగుండం3 ఏరియా లోని ఓసిపి1 ఉపరితల గని ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారానికి ఎంపికైనది.ఇట్టి పురస్కారాన్ని సెప్టెంబరు 4వ తేదీన ముంబాయి లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా గని తరపున ఓసిపి1 మేనేజర్ రావుల పాపయ్య స్వీకరించారు. దీనిని పురస్కరించుకొని శనివారం జి.యం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇట్టి పురస్కారాన్ని ఓసిపి1 అధికారులు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావుకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఓసిపి1 ఉపరితల గని వరుసగ రెండవ సారి ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారం సాధించినందుకు అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ఈ పురస్కారం సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతీ ఒక్కరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే స్పూర్తితో మున్ముందు చక్కని పనితీరును కనబరిచి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ రావుల పాపయ్య, పర్యావరణ అధికారి కిషన్, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్, అధికారులు అశోక్ కుమార్, రమేష్, నజీర్ అహ్మద్, ఫణీంద్ర తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలోని ప్రగతి విద్యా సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సన్మానించారు.అనంతరం క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ టీచర్ అంటే కేవలం బోధించే వ్యక్తి కాదు, వారు జ్ఞానం పంచేవారు, విలువలు నేర్పేవారు, సమాజానికి మంచి పౌరులను తయారు చేసే శిల్పులు అన్నారు. ఒక గురువు చేతిలో విద్యార్థి భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని, గురువుల స్థానం దేవుని కన్నా గొప్పది అనే నానుడి వృథా కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు.ఈ సందర్భంలో లయన్స్ క్లబ్ తరపున మన గురువులందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సన్మానం ఒక గుర్తింపు మాత్రమే, కానీ మీ సేవకు మా తరుపున మీకు గౌరవం, కృతజ్ఞతలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల కరెస్పాండెంట్, క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి,క్లబ్ డైరెక్టర్ , టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ప్రగతి స్కూల్ డైరెక్టర్ మిరియాల నాగరాజకుమారి, లక్ష్మా రెడ్డి, ప్రిన్సిపల్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి ఆర్జీ 2 స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా సిహెచ్.కిషోర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త. సింగరేణి ఆర్జీ 2 స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా సిహెచ్.కిషోర్ నియమితులయ్యారు. ఓసిపి 3 డ్రిల్ ఆపరేటర్‌గా పని చేస్తున్న సిహెచ్.కిషోర్‌ను ఆర్జీ 2 స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ జిఎం బి.వెంకటయ్య ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం అబ్దుల్ కలాం స్టేడియంలో ఆర్జీ 2 ఏరియా వాలీబాల్ గేమ్స్‌ను జిఎం, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్‌లు ప్రారంభించారు

## మంథని వార్త

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**ముత్తారం తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి**

**ఖమ్మంపల్లి ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు**

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ముత్తారం తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు.ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామంలోని 617 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.దీంతో శనివారం తహశీల్దార్ ఆ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ భూములు పట్టాలు లేకుండా, అనుమతి పత్రాలు లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నరేన్ సాయి, రాజబాబు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

మంథని ప్రభాతవార్త:



తొమ్మిది రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు చేసిన భక్తులు వినాయకులను శుక్రవారం రాత్రి గంగమ్మ ఒడికి చేర్చారు. మంథని పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామానికి చెందిన వినాయకుని భక్తి శ్రద్ధలతో గోదావరి నిమజ్జనం చేశారు.మంథని పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వినాయకులను భక్తులు ఆటపాటలతో మహిళలు కోలాటం నృత్యాలు చేస్తూ చేస్తూ నిమజ్జనం చేశారు. ఏర్పాటు చేసిన వినాయకుని కి మహిళలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు సామూహిక కోలాటాలు డ్రెస్ కోడ్ తో అలరించారు. గణేష్ ఉత్సవ సమితి సభ్యురాలు రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల హారతులతో వినాయకునికి నివేదన చేశారు. గోదావరి తీరంలో ప్రత్యేక పోలీసులు మున్సిపల్ సిబ్బంది సింగరేణి హై స్కూల్ సిబ్బంది వినాయకులను నిమజ్జనం చేశారు.

## వీలైనప్పుడే రేషన్ పోస్తాం

**రేషన్ డీలర్ నిర్ణయంపై ప్రజల ఆగ్రహం**

మంథని రూరల్ ,ప్రభాతవార్త:

మంథని మండలంలోని ఒక్కగ్రామ పంచాయతీ పరిధిలో రేషన్‌డీలర్ రెండు రోజులు మాత్రమే రేషన్ బియ్యం పోస్తామని వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలకు తెలియజేయడంతో ప్రజలందరూ పనులు మానేసుకొని ఉదయం 6 గంటలకు రేషన్ షాప్ ముందు బార్లు తీశారు.కొంతమంది ప్రజలు రేషన్ డీలర్ ను ప్రశ్నించగా నాదగ్గర కాంట పాడైపోయింది వేరే వాళ్ళ దగ్గర నుండి తీసుకోవచ్చాను అని సమాధానం ఇస్తున్నాడు రేషన్ బియ్యం ప్రతినెల ఒక్కటోవ తారీకు నుండి 15 తారీకు వరకు పొయ్యాలి కానీ నాకు అడ్డు చెప్పే వారే లేరని డీలర్ యజమాని తనకు వీలున్న సమయంలో ప్రజలకు బియ్యం పంపిణీ చేస్తున్నాడు.ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు గోదాం ఆఫీసర్ అధికారులు స్పందించి సంబంధిత డీలర్ షిప్ ను రద్దు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ పక్షాన మహిళలకు
# కుట్టు మిషన్లు పంపిణీ



ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి మండలంలోని రాజారం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ పక్షాన 32 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్స్ తో పాటు సర్టిఫికెట్లను ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వీటిని పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ నరేష్, ధర్మపురి దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, స్టార్ మహిళ మండలి ఎన్జీవో అధ్యక్షులు అనీష్ ఫాతిమా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, సుముక్ , ఎదులపురం మహేందర్, రంగు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవ లాభాలపై 35 శాతం
# లాభాలను ప్రకటించాలి

### -2024-25 సంవత్సరానికి గాను త్వరగా చెల్లింపులు చేయాలి
### - టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి



గోదావరిఖని ,ప్రభాతవార్త :

దసరా పండుగ 25 రోజుల ఉన్న సందర్భంలో ఇప్పటికి కూడా 2024 25 సంవత్సరం సంబంధించిన సింగరేణి సంస్థ వాస్తవ లాభాలను ప్రకటించలేదని, యాజమాన్యం వెంటనే వాస్తవ లాభాలు ప్రకటించి కార్మికులకు 30శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు .శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కార్మిక సమస్యలు పరిష్కారం కోసమై కొత్తగూడెంలో సెప్టెంబర్ 2 తారీకున మహా ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున కార్మికులందరూ పాల్గొన్నారని ,అదేవిధంగా మెడికల్ బోర్డు కు సంబంధించి గతంలో టీబీజీకేస్ హయాంలో నెలకు రెండు మూడు బోర్డులు ఏర్పాటు చేయడం జరిగేదని.. బోర్డుకి వెళ్లిన కార్మికులను 90 శాతం అన్ఫిట్ చేయడం చేశారన్నారు. మరి ఇప్పుడు పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉన్నదని బోర్డును ఎత్తి వేసె కుట్ర జరుగుతుందని పేర్కొన్నారుప్రమాదంలో చనిపోయిన కార్మికుల పిల్లలకు సూటబుల్ జాబ్ గ్రేడ్ 3 క్లర్క్ వన్ ఫీట్ అయిన కార్మికుల పిల్లలకు అదేవిధంగా బయట ప్రమాదంలో చనిపోయిన పిల్లలకు కూడా వర్తింపచేయాలని కోరారు గతంలో 1995 96 వరకు ఈ నియామకాలు అమల్లో ఉండేవని.. అధికారుల డిపెండెంట్ లకు ఇచ్చిన విధంగా కార్మికులందరికీ వర్తింపజేయాలని డిమండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్, నూనె కొమరయ్య ,అధికార ప్రతినిధి పర్లపల్లి రవి , జావిద్ భాషా, చెల్పూరి సతీష్ ,పాశం శ్రీనివాస్ రెడ్డి ,చిలకలపల్లి శ్రీనివాస్ ,బొడ్డు రమేష్ ,రోడ్డ సంపత్ ,పల్లె సురేందర్,దిడ్డి లక్ష్మణ్ ,పుప్పాల రవీందర్ రెహమాన్, వీరోగాని సంతోష్, మురళి మార్క వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళిసేన గణపయ్యను
# దర్శించుకున్న మంత్రి



గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామంలో మహంకాళి సేన ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాయకున్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహంకాళి సేన కమిటి సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నవరాత్రులు ఘనంగా పూజలందుకున్న లడ్డు ప్రసాదం ను మంత్రి చేతులమీదుగా డ్రా తీశారు.శ్రీరాములపల్లెకు చెందిన గ్రామానికి మోతుకు మధుజ్యోతి కి డ్రాలో గెలుపొందగా వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి లడ్డు ప్రసాదాన్ని దంపతులకు అందజేశారు ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు సిద్ధించేలా దీవించాలని గణనాథుడిని వేడుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజి సర్పంచ్ శనిగరపు మల్లేశం,మహంకాళి సేన కమిటి సభ్యులు మోతుకు మధు, బత్తిని మణిదీప్ ,గజ్జల విగ్నేష్, బాలే అరవింద్ ,ఏ ఎం సి డైరెక్టర్ తిరుపతి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, రాజిరెడ్డి,నరసింహారెడ్డి,స్వామి రెడ్డి,తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఉపాధ్యాయుల
# సర్దుబాటు పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### -విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పారదర్శకంగా పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ పరిధిలో ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు పదోన్నతుల కారణంగా హైస్కూల్‌కు వెళ్లిన నేపథ్యంలో ఏర్పడిన ఖాళీలను ఆ మండల, పక్క మండలం పరిధిలో అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులచే పారద ర్శకంగా సర్దుబాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమా వేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం షేక్ , ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లేశం గౌడ్ మరియు మండల విద్యాశాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరుజాబితా ముసాయిదా విడుదల

బచ్చన్నపేట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా ముసాయిదాను ప్రకటించినట్లు ఎంపిడిఓ మమతభాయి తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమౌతున్న క్రమంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా ముసాయిదాను శనివారం అధికారులు ప్రకటించారు. ఈ జాబితాలో అభ్యంతరాలుంటే ఈ నెల6 నుంచి 8వరకు వాటిపై దరఖాస్తు చేసుకోవాలి. వాటిని ఈనెల 9న పరిశీలించి 10న తుది జాబితా విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితాను అందుబాటులో ఉంచనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వ హణకు ప్రభుత్వం సిద్ధమౌతుండంగా పరిషత్ ఎన్నికలకు తుది ఓటరు జాబితాతోపాటు పోలింగ్ స్టేషన్లు తదితర ఏర్పాట్లల్లో అధికారులున్నారు.

# ధర్మపురి వార్త

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

### ఖ–హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు



ఎండపల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 కు ఎంపికైన ఎండపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాల గుల్లకోట ఉపాధ్యాయులు కె కృష్ణారెడ్డి కి శనివారం రోజున పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు,కాగా నిరంతరం విద్యార్థుల శ్రేయస్సు పరమావధిగా భావించి, అహర్నిశలు పాటుపడుతున్న ఉపాధ్యాయులు కృష్ణారెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఉపాధ్యాయు బృందం శ్రీమతి ఎస్ రమాదేవి, వి. ప్రశాంత్, ఎన్ నరేష్ కుమార్, శ్రీమతి ఎన్ శ్రీలత , విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు
# సన్నబియ్యం పంపిణీ



పెగడపల్లి, ప్రభాతవార్త:

నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పెగడపల్లిలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.కార్యక్రమంలో నాయకులు ఓరుగల శ్రీనివాస్, చాట్ల విజయభాస్కర్, చాట్ల ప్రశాంత్,ఐలేని వంశీధర్ రావు, కొండ రామ గౌడ్, డీలర్ శనిగారపు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2 స్పోర్ట్స్
# కో ఆర్డినేటర్‌గా సిహెచ్.కిషోర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా సిహెచ్.కిషోర్ నియమితులయ్యారు. ఓసిపి 3 డ్రిల్ ఆపరేటర్‌గా పని చేస్తున్న సిహెచ్. కిషోర్‌ను ఆర్జీ 2 స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా నియ మిస్తూ జీఎం బి.వెం కటయ్య ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం అబ్దుల్ కలాం స్టేడియంలో ఆర్జీ 2 ఏరియా వాలీబాల్ గేమ్స్‌ను జీఎం, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్‌లు ప్రారంభించారు.

# నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం





◆ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

◆గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం అవుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని, ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు పట్టా భూముల రికార్డుల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీలకు గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించిందని, వీరు క్షేత్రస్థాయిలో ప్రజలకు నిబంధనల ప్రకారం మెరుగైన సేవలు అందించాలని, ఎక్కడా అవకతవకలకు పాల్పడటానికి వీలు లేదని స్పష్టం చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ పాలన అధికారుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తామని వివరించారు. 3 సంవత్సరాల తర్వాత రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏ, జూనియర్ అసిస్టెంట్లు తిరిగి మాతృ శాఖ (రెవెన్యూ) రావడం జరుగుతుందని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి , జీ.పి.ఓ. లు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూరులో రెండవ రోజు గణేష్ నిమజ్జనం

◆ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

◆పోలీస్ సిబ్బందిని, అభినందించిన సిపి గౌస్ ఆలం





**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూర్ చెరువులో గణేష్ నిమజ్జనం శుక్రవారం రాత్రి ప్రారంభమైన నిమజ్జనం, కొనసాగుతూ శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణం లో రెండవ రోజు నిమజ్జనం ముగిసింది. దీంతో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల శాఖ అధికారులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. మానకొండూరు చెరువు కట్ట వద్ద రెండు రోజులపాటు మానకొండూర్ సిఐ సంజీవ్, తాహసిల్దార్ విజయ్ కుమార్, పోలీస్ శాఖ, సిబ్బంది, వాలంటరీల అందించిన సేవలపై గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మానకొండూరు సిఐ సంజీవ్, తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, పోలీస్ శాఖ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. మానకొండూరు చెరువు కట్ట వద్ద నాలుగు యంత్రాలను అధికారులు ఏర్పాటు చేసినప్పటికీ నిమజ్జనం రెండు రోజులుగా కొనసాగింది. మానకొండూరు చెరువు కట్ట వద్ద నిర్వహించే గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా అధికారుల సమక్షంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భారీ ఏర్పాట్లు చేపట్టారు. కరీంనగర్ పట్టణం , మానకొండూరు మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీ విగ్రహాలు మానకొండూరు చెరువు కట్ట వద్దకు అర్ధరాత్రి నుండి శనివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11 వందల విగ్రహాలు పెద్దవి, చిన్నవి చెరువులో నిమజ్జనం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మానకొండూరు చెరువు కట్ట వద్ద నిమజ్జన ఏర్పాట్లను కేంద్ర మంత్రి బండి సంజయ్ అర్ధరాత్రి పరిశీలించారు. కరీంనగర్ సిపి గౌస్ ఆలం నిమజ్జనం ప్రారంభం నుండి నిమజ్జనం ముగిసేంతవరకు గంట గంటకు నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ సిబ్బందికి సూచించారు. మానకొండూరు చెరువుకట్ట వద్దకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం త్రాగునీరు, వైద్య సేవలను, విద్యుత్ దీపాలను, సీసీ కెమెరాలను, భారీ పోలీసు బందోబస్తు, ప్రతి ఘాటు వద్ద వాలంటరీలను ఏర్పాటు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్, కాంగ్రెస్ నేత వెలచాల రాజేందర్ రావు గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి, మండల తాహసిల్దార్ విజయ్ కుమార్, సిఐ సంజీవ్, ఎంపీడీవో వరలక్ష్మి , గ్రామపంచాయతీ కార్యదర్శి జున్నొత్తుల రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

# వెంటనే వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తులు చేపట్టాలి

◗జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ◗అధికారులతో కలెక్టర్ సమీక్ష

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



వెంటనే వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాలలో దెబ్బ తిన్న రోడ్లు, అంగన్వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, త్రాగు నీటి పైప్ లైన్, పి.హెచ్.సి, ప్రభుత్వ పాఠశాలలు, విద్యుత్ తీగలు స్తంభాలు మొదలగు మౌలిక వసతుల మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ప్రజలకు ఎక్కడ అసౌకర్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో మర మ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభు త్వం నిధులు విడుదల చేసిందని, మన జిల్లాకు వచ్చిన నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. సోమ వారం నాటికి వరద ప్రభావిత ప్రాంతాల మర మ్మత్తు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. వరద ప్రాంతాల్లో చేపట్టే పనులకు సంబంధించిన బిల్లులు పెండిరగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పాస్ చేయాలని కలెక్టర్ కోశాధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, డీఈవో మాధవి, జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి వాణి శ్రీ తదితరులున్నారు.

# ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకోవాలి

◆విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి◆కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

నేటి బాలలను రేపటి భావి పౌరులుగా ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కొత్తపల్లి స్వాగత్ ఫంక్షన్ హాలులో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, నైతిక విలువలు బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి.. వారిలో ఆత్మవిశ్వాసం నింపి చదువుకునేలా చూడాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం గమనించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలల టీచర్లు విద్యార్థులతో ప్రేమపూర్వకంగా మెలగాలన్నారు. మమ్మల్ని సంప్రదిస్తే ప్రభుత్వం తరఫున ప్రైవేటు పాఠశాలల టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్ హెచ్వీ ఆర్) లో అన్ని పాఠశాలలు పాల్గొనాలని సూచించారు. అనంతరం డీఇఓ చైతన్య జైనీ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులకు ప్రశంస పత్రం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించేందుకు చర్యలు

అధికారులు అప్రమత్తంగా ఉండి యూరియా అందేలా చూడాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష

మంత్రికి ఫోన్ ద్వారా యూరియా అవసరాలపై వివరించిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా, నియోజక వర్గంలో రైతులకు సరిపడా యూరియా సక్రమంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. రైతులకు సరఫరా చేసిన యూరియా, ప్రస్తుతం ఉన్న నిల్వల వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత యూరియా దిగుమతి అవుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు. కొందరు ప్రతిపక్ష నాయకుల కుట్రలతో యూరియాపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ రైతులకు సరఫరా చేసేలా అధికారులు కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. కేంద్రం నుండి అందాల్సిన సమయంలో సరిపడా యూరియా జిల్లాకు దిగుమతి కాకున్నా పెద్దపల్లి నియోజకవర్గంలో ముందస్తు చర్యలతో యూరియా ఇబ్బందులు ఎక్కువగా లేకుండా నియంత్రించామని తెలిపారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందుబాటులో ఉంచిందని, పెద్దపల్లి నియోజక వర్గంలో యూరియా కొరత లేకుండా చూస్తానని, రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు. అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే విజయరమణా రావు ఫోన్ చేసి యూరియా అవసరాలను వివరించారు. పెద్దపల్లిలో తక్షణమే మరింత ఎక్కువగా యూరియా సరఫరా చేయాలని కోరగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే యూరియా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

